తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 26 సెప్టెంబర్ 2024 | పేజీలు : 24

హైడ్రా?
ఇప్పుడు తెలంగాణతోపాటు
దేశంలో ఎక్కడ చూసినా ఈ
అంశంపైనే చర్చ జరుగుతోంది. హైదరాబాద్
నగరంలోని చెరువులు, నాలాలు, ప్రభుత్వ
భూములను ఆక్రమించిన వారి ఆట కట్టించేందుకు
తెలంగాణ ప్రభుత్వం రెండు నెలల క్రితం హైడ్రాను
ఏర్పాటు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా
గ్రేటర్ హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణదారుల
గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. బడాబాబులు మొదలు
సామాన్యుల వరకు చెరువులను ఆక్రమించి
కట్టిన కట్టడాలన్నింటిని నేలమట్టం
చేస్తోంది హైడ్రా.

## 400 కోట్ల ఆదాయం ...

# భారీగా తగ్గని రియల్



**హైదరాబాద్**

హైడ్రా? ఇప్పుడు తెలంగాణతోపాటు దేశంలో ఎక్కడ చూసినా ఈ అంశంపైనే చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలోని చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి ఆట కట్టించేందుకు తెలంగాణ ప్రభుత్వం రెండు నెలల క్రితం హైడ్రాను ఏర్పాటు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా గ్రేటర్ హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. బడాబాబులు మొదలు సామాన్యుల వరకు చెరువులను ఆక్రమించి కట్టిన కట్టడాలన్నింటిని నేలమట్టం చేస్తోంది హైడ్రా. ఈ క్రమంలో ఇప్పటివరకు సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది హైడ్రా. ఈ పరిస్థితుల్లో హైడ్రాకు మరిన్ని అధికారులు కట్టబెట్టడంతోపాటు న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించింది ప్రభుత్వం. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా పడిపోయింది. ఆస్తులు కొనాలంటే ప్రతిఒక్కరూ భయపడిపోతున్నారు. దాంతో నిర్మాణ రంగం పూర్తిగా మందగమనంలోకి పడిపోయింది. చాలా వరకు సర్వేలు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నారు. అక్రమ లే అవుట్లతో ప్రజలు ఆగం కాగా.. ఇప్పుడు కొనేందుకు - మిగతా 2లో

# మరింత దూకుడు

- ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ
- మూసీ ఆక్రమణలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..
- మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరు
- జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ



# 400 కోట్ల ఆదాయం ... భారీగా తగ్గని రియల్

-మొదటిపేజీ తరువాయి

ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కోట్ల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తే ఎప్పుడు ఎలాంటి నోటీసులు అందుకోవాల్సి వస్తుందోనని ఆందోళనలతో ఉన్నారు..ఐతే క్యాబినెట్ భేటీలో హైడ్రాపై చర్చ సందర్భంగా మంత్రుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. హైడ్రాపై ప్రజల్లో ఓవైపు ప్రశంసలు వస్తుండగా.. మరోవైపు వ్యతిరేకత వ్యక్తమవుతోందని కొందరు మంత్రులు సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. మరీ ముఖ్యంగా హైడ్రా పనితీరుపై సామాన్యుల్లో ఆందోళనలను ఒకరిద్దరు మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి చెప్పారట. హైడ్రా ఏర్పాటు తర్వాత.. రిజిస్ట్రేషన్ల ద్వారా సమకూరే ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయిందనే విషయాన్ని కూడా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పై హైడ్రా తీవ్ర ప్రభావం చూపుతోందని, హైడ్రా ఎఫెక్ట్ తో గ్రేటర్ లో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతింటుందేమోననే అభిప్రాయాన్ని కొందరు మంత్రులు కేబినెట్ సమావేశంలో వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. హైడ్రా దూకుడు ప్రభావం రిజిస్ట్రేషన్లపై స్పష్టంగా కనిపిస్తోందని మంత్రివర్గం సమావేశంలో ఓ సీనియర్ మంత్రి గుర్తు చేశారని తెలుస్తోంది. హైడ్రా ఎఫెక్టుతో ఆగస్టులో సుమారు 400 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ల ఆదాయం తగ్గిందని సదరు మంత్రి ఆవేదన వ్యక్తం చేశారట. హైడ్రా పనితీరుతో గ్రేటర్ హైదరాబాద్ లో నిర్మాణ సంస్థలు, బిల్డర్లు కొత్త నిర్మాణాలపై అనుమతులు తీసుకోవడానికి జంకుతున్నారన్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారట మరో సీనియర్ మంత్రి. ఇలాంటి సమయంలో హైడ్రాకు మరిన్ని అధికారాలు కట్టబెట్టి, చట్టబద్ధత కల్పిస్తే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని ఒకరిద్దరు మంత్రులు క్యాబినెట్ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారని సమాచారం. హైడ్రా మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినా, అది ప్రభుత్వ భూములను రక్షిస్తున్నా.. అదే సమయంలో ఎదురవుతున్న ప్రతికూలతలను సైతం పరిగణలోకి తీసుకోవాలని మంత్రులు సూచించారని తెలుస్తోంది. హైడ్రాపై మంత్రివర్గ సహచరుల అభిప్రాయాలు, సూచనలను సావదానంగా విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అంతే సూటిగా స్పష్టంగా సమాధానం చెప్పారని సమాచారం. రాష్ట్రంలో హైదరాబాద్‌లోనే రియల్ వ్యాపారంతో ఆదాయం ఎక్కువ. రిజిస్ట్రేషన్లు ఎన్ని జరిగితే ప్రభుత్వానికి అంతలా ఆదాయం పెరుగుతుంది. కానీ.. హైడ్రా ఎఫెక్ట్‌తో రిజిస్ట్రేషన్లు చాలా వరకు తగ్గిపోయాయి. దాంతో ప్రభుత్వ ఆదాయం కూడా కాస్త మందగించినట్లుగానే తెలుస్తోంది. నిజానికి ఏటా దసరా, దీపావళి వేళ హైదరాబాద్‌లో ఇళ్లు సేల్స్ ఎక్కువగా కనిపిస్తాయి. చాలా మంది ఇళ్లు కొనాలనుకునే వారు ఈ రెండు పండుగలను బేస్ చేసుకొని కొంటుంటారు. కానీ.. ప్రస్తుత పరిస్థితులు అలా కనిపించడం లేదు. కొత్త ఇల్లు కొనేందుకు ఎవరూ సాహసించడం లేదు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే కరోనా సమయంలోని పరిస్థితులనే చూడాల్సి వస్తుందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు.. రేవంత్ రెడ్డి సర్కార్ ముందు కూడా ఎన్నో లక్ష్యాలు ఉన్నాయి. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సి ఉంది. అటు.. గత ప్రభుత్వం చేసిన అప్పులనూ మోయాల్సి ఉంది. కానీ.. ఈ సమయంలో ఆయన హైడ్రాను తీసుకురావడం కూడా సంచలనంగా మారింది. హైదరాబాద్ నగరంలో 42 శాతానికి ఇళ్ల అమ్మకాలు పడిపోయాయంటే ముందుముందు మరిన్ని భయంకర పరిస్థితులు తప్పవేమో అన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. వీటన్నింటిని కాదని రేవంత్ సర్కార్ కూడా ఎలా ముందుకు వెళ్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో హైడ్రాపై ఏ మాత్రం వెనక్కి తగ్గేది లేదని, ఆ సంస్థకు పూర్తిస్థాయి అధికారాలు కట్టబెట్టి, చట్టబద్ధత కల్పించడంలో వెనకడుగు వేసేదే లేదని తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. ఏళ్ల తరబడి ఆక్రమణలకు గురైన చెరువులను, కుంటలను కాపాడటంలో రాజీపడే ప్రసక్తే లేదని, ఓ మంచి పని చేసే సమయంలో కొంత నష్టం తప్పదని మంత్రులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారట సీఎం రేవంత్ రెడ్డి. హైడ్రా ముఖ్య ఉద్దేశం, భవిష్యత్తు తరాలకు జరిగే మంచి గురించి ప్రతి సందర్భంలోను ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలని మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ సూచించినట్లు సమాచారం. మొత్తానికి హైడ్రాపై రియల్ ఎస్టేట్ ఆదాయం తగ్గినా.. ముఖ్యమంత్రి మాత్రం భవిష్యత్ తరాల బాగు కోసం ఏ త్యాగమైనా చేయాల్సిందేనని తేల్చి చెప్పారట. దీంతో మంత్రులు కూడా ఇంక చేసేదేమీ లేక హైడ్రాకు జైకొట్టారని టాక్.

# 1979 నాటి మ్యాప్స్‌తో హైడ్రా

**హైదరాబాద్ :** విశ్వనగరం హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా మార్చాలన్న సంకల్పంతో ఉన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇందుకు ముందుగా నగరానికి ముంపు ముప్పు తప్పించాలని భావిస్తున్నారు. చిన్న వర్షం పడినా రోడ్లు చెరువులను తలపించే పరిస్థితి మారాలన్న లక్ష్యంతో హైడ్రా ఏర్పాట చేశారు. హైదరాబాద్‌లో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను కాపాడడంతోపాటు, చెరువులు, కుంటలను రక్షించడం, ప్రజలను విపత్తు నుంచి కాపాడడం దీని లక్ష్యం. ప్రస్తుతం ప్రధానంగా చెరువులు, కుంటలను పునరుద్ధరించే పని చేపట్టింది హైడ్రా, కమిషనర్ రంగనాథ్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఎవరి ఒత్తిడికీ తలొగ్గకుండా తన పని తాను చేసుకుపోతున్నారు. వ్యూహాత్మకంగా ఆక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్లను పంపుతున్నారు. ఇప్పటి వరకు వంద ఎకరాలకుపైగా చెరువులు, కుంటల భూమిని రికవరీ చేశారు. ఇక కోర్టు కూడా హూడ్రా విషయంలో పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. చాలా మంది కోర్టును ఆశ్రయిస్తుండడంతో హైడ్రాకు సీఎం మరిన్ని అధికారాలు అప్పగించడంతోపాటు చట్ట బద్ధత కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. ఇక ఆక్రమిత స్థలాల్లో అనుమతులు ఇచ్చిన అధికారులపైనా హైడ్రా కమిషనర్ చర్యలకుదిగుతున్నారు. ఇప్పటికే ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో చాలా మంది అధికారులు ఆందోళన చెందుతున్నారు. కొందరు అధికారులు చెరువులు, కుంటల హద్దులను తప్పుగా చూపించే ప్రయత్నం మొదలు పెట్టారు. హద్దులను కొత్తగా చూపించే మ్యాప్‌లు సిద్ధం చేస్తున్నారు. దీంతో ఆక్రమణదారులకు రక్షనతోపాటు, తమకు ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు. కానీ, రంగనాత్.. అంతకు మించి ఆలోచన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాయంతో 45 ఏళ్లనాటి ఉపగ్రహ చాయాచిత్రాలు సేకరించే పనిలో పడ్డారు. ఈమేరకు హైడ్రా, ఎస్‌ఆర్‌ఎస్సీ మధ్య త్వరలోనే




ఒప్పందం జరుగనుంది. ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే.. నగరంలో ఉన్న అరకొర చెరువులు కూడా మిగలవన్న భావనలో ప్రభుత్వం కూడా ఉంది. ఉన్న చెరువులను కాపాడేలా హైడ్రా చర్యలు చేపడుతోంది. గతలో చెరువులు, కుంటలు ఎలా ఉండేవో తెలిసేలా మ్యాప్‌లు కావాలని రంగనాథ్ ఇటీవల ఎస్‌ఆర్‌ఎస్సీ అధికారులను కోరారు. ఇటీవల బాలానగర్‌లోని కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో మాట్లాడారు. చెరువుల సంరక్షణకు ఎస్‌ఆర్‌ఎస్సీ సాయం కోరారు. చెరువుల హద్దులను చూపించే స్పష్టమైన పటాలు ఇవ్వాలని కోరారు. దీంతో హద్దులు చెరిపేసినా గుర్తించే వీలుంటుందని తెలిపారు. అధికారికంగా మ్యాప్‌లు కొంటామని తెలిపారు. ఇదిలా ఉంటే ఎస్‌ఆర్‌ఎస్సీ సంస్థ ఇప్పటికే హైడ్రాకు 56 చెరువుల పటాలు అప్పగించింది. 1979 నుంచి 2023 మధ్య చెరువులు ఎలా ఆక్రమణకు గురయ్యాయో చూపేలా చిత్రాలు ఉన్నాయని తెలుస్తోంది. అనేక చెరువులు కొన్ని రోజుల్లోనే కనుమరుగైనట్లు గుర్తించారు. ఆయా పటాలు మరింత పక్కాగా సేకరించి హద్దులు నిర్ణయించాలని రంగనాథ్ భావిస్తున్నారు

## మరింత దూకుడు

**హైదరాబాద్ :** మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఇదే విషయమైన బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన దాదాపు 1,600 నిర్మాణాలను సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు. దాదాపు 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్‌లో నివసిస్తున్న కుటుంబాల పునరావాసానికై రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని దాన కిషోర్ తెలిపారు. రివర్ బెడ్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి పునరావాస కార్యాచరణకై సంబంధిత జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పునరావసం కల్పించిన తర్వాతనే ఈ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం ప్రారంభమవుతోందన్నారు. బఫర్ జోన్‌కు సంబంధించి భూ సేకరణ, పునరావాస చట్టం ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని దాన కిషోర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన తరువాత చట్ట ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. ఆ తరువాత మాత్రమే భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని దాన కిషోర్ తెలిపారు. మూసీ పరిధిలోని నిర్వాసితులు అనవసరమైన అపోహలకు లోను కావొద్దని, అర్హులందరికీ పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు

# వీఆర్ఏ కారుణ్య నియామకాలు చేపట్టాలి

**-వీఆర్ఏ కారుణ్య నియామకాల సంఘం మండల అధ్యక్షులు పంగ స్వామి.**



**రాయపోల్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసినటువంటి జీవో ఎం.ఎస్ నెంబర్ 81, 85 ప్రకారం 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు కారుణ్య నియామకాల చేపట్టాలని వీఆర్ఏ కారుణ్య నియామకాల సంఘం మండల అధ్యక్షులు పంగ స్వామి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏలను కమాబద్ధీకరిస్తూ కారుణ్య నియామకాల కోసం జీవో ఎం.ఎస్ నెంబర్ 81, 85 ప్రకారం 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన వారి వారసులకు ఉద్యోగ నియామకాల కోసం జీవో జారీ చేయడం జరిగిందన్నారు. గత 12 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ వారసులు ఉన్నత విద్య అర్హతలు కలిగి ఉండి మా సేవలను ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రజల్లోకి తీసుకుపోవడానికి మా వంతు కృషి చేస్తున్నాం. జీవో వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏలు 265 మంది మరణించారు. అలాగే 25 మంది వారసులు కూడా మరణించారు. గత 14 నెలలుగా 20555 మంది వీఆర్ఏలు చేయవలసిన విధులు 3797 మంది మాత్రమే నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గల 3797 మంది 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వకపోవడం వలన మా యొక్క కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మానసికంగా కూడా ఎంతో వేదన అనుభవిస్తున్నాం. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వంతో 3797 మంది 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏల వారసులకు జీవో నెంబర్ 81, 85 ప్రకారం నియామక ఉత్తర్వులు జారీ చేసి మా కుటుంబాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చింత సుందర్, ప్రధాన కార్యదర్శి మన్నే శంకర్, జంగ రవి, గంగి బాలయ్య, తంగళ్ళపల్లి కనకయ్య, మంద మల్లేశం, మన్నె రవి, ఎండి కాదిర్, ఇప్ప పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల పట్టణ కేంద్రంలో బుధవారం చేర్యాల మెగా క్రికెట్ లీగ్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను సందర్శించారు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు ఈ కార్యక్రమంలో చేర్యాల మెగా క్రికెట్ లీగ్ నిర్వాహకులు, నిమ్మ రాజీవ్ రెడ్డి, ముస్త్యాల నాగేశ్వరరావు, బాల్ నర్సయ్య, మంగోల్ చంటి, మేడిశెట్టి శ్రీధర్,బిఆర్ స్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:**

విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం ప్రతినిధి ప్రవంతి పేర్కొన్నారు. సిద్దిపేట బాలుర ఉన్నత పాఠశాల లో టెక్ మహీంద్రా ఫౌండేషన్, సహాయక ట్రస్ట్, సైన్స్ అకాడమీ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని టెక్ మహీంద్రా ఫౌండేషన్ కోఆర్డినేటర్ సుమన్ తో కలిసి బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధన సాగితే ఉన్నత స్థాయి వరకు వారిలో అన్ని అంశాలు సులభంగా నేర్చుకోగలుగుతారన్నారు. ఆ ఉద్దేశంతోనే ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జరుగుతున్నటువంటి కార్యశాల చాలా ఉత్సాహవంతంగా జరుగుతోందని వారు పేర్కొన్నారు. సైన్స్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు హైదరాబాదులో మాత్రమే నిర్వహించే వారమని మొదటిసారిగా హైదరాబాదు బయట సైన్స్ కార్యశాల నిర్వహించినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆసక్తికర బోధనకు ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆసక్తి మేరకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సందర్భంగా ప్రోగ్రాం నిర్వాహకులు ప్రవంతి సుమన లను ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బేతి భాస్కర్,రిసోర్స్ పర్సన్స్ రేవతి ,అమీర్ పాల్గొన్నారు.

# సొసైటీ బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలి

**-సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి**



**తొగుట సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి ):**

ప్రభుత్వం మూడు విడతలలో విడుదల చేసిన రుణ మాఫీని అర్హులైన 266 మంది రైతులకు ఒక కోటి 22 లక్షల 64610 అందజేయడం జరిగిందన్నారు.రైతుల బలోపేతానికి సొసైటీ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. %ూాజ% తొగుట మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మాట్లాడారు. సొసైటీ ఆధ్వర్యంలోని 501 మంది రైతులు రుణమాఫీకి అర్హులని గుర్తించడం జరిగిందన్నారు.రుణ మాఫీ అయిన రైతులకు దాదాపుగా 170 మందికి ఒక కోటి 33 లక్షల రూపాయలను తిరిగి రుణాలుగా చెల్లించడం జరిగింది అన్నారు. సొసైటీలో కొత్తగా 24 మంది రైతులకు దాదాపు 13 లక్షల రూపాయల స్వల్పకాలిక రుణాలను అందించమన్నారు. ఈ రెండు నెలల కాలంలో ఎనిమిది లక్షల రూపాయల వరకు దీర్ఘకాలిక రుణాలను రికవరీ చేయడం జరిగిందన్నారు. రైతుల అవసరాల నిమిత్తం ఎరువులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.ఈ సీజన్లో 700 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందజేసినట్లు తెలియజేశారు. సొసైటీలో నానో ఎరువులు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండు లక్షల రూపాయల కంటే ఎక్కువగా ఉన్న రైతులకు రుణమాఫీ ప్రక్రియ జరుగుతుందని,ప్రభుత్వం నిధులను విడుదల చేయగానే త్వరితగతిన వారికి కూడా తిరిగి రుణాలను అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, సీఈవో గంగారెడ్డి, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ అభివృద్ధి కోసం 50 వేల రూపాయల విరాళం



**సిద్దిపేట (నంగునూరు)ప్రజాజ్యోతి:**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మయిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం గోపురం నిర్మాణం కోసం 50వేల రూపాయల విరాళం ప్రకటించారు రంగరాజేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఏల కృష్ణ, రవీందర్ రెడ్డి నర్సింలు పరశురాములు శ్రీను నర్సింలు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఫార్మసీ డే సెలబ్రేషన్


**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :**



ప్రపంచ ఫార్మసిస్ట్ డే ను పురస్కరించుకొని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసిస్ట్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫార్మసిస్ట్ మొహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ మన కుటుంబాల ఆరోగ్యం ఫార్మసిస్ట ల చేతిలో ఉంటుందని, ఆరోగ్య కర సమాజానికి ఫార్మసిస్ట్ కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. కార్యక్రమం లో ఆర్ ఏం ం ప్రవీణ్,డాక్టర్ జ్యోతి, డా.చందర్ ఫార్మసిస్ట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## కుంగిన కొండపోచమ్మ కట్ట

**మర్కూక్ సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి )**



మర్కూక్ లో నిర్మించిన కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నుండి సంగారెడ్డి కెనాల్ వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు కట్ట కుంగి రంధ్రం పడింది. దీంతో కట్ట కయ్య కోసే అవకాశం ఉంది . అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు చేయాల్సిన అవసరం ఉంది.

# ప్రియురాలు కోసం ప్రియుడు ఆత్మహత్య

**– పాతూరులో సంఘటన**

మర్కూక్ సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి )

ప్రేమించిన అమ్మాయి తనకు దక్కదేమోనని మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని పాతూరు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై దామోదర్, బంధువుల వివరాల ప్రకారం పాతూరు గ్రామానికి చెందిన ఈరన్న అనిల్ కుమార్(19) పదవ తరగతి చదువుకొని వ్యవసాయ పనులు చేసుకుంటూ ఇంటి వద్ద ఉంటున్నాడు. వరుసకు మేనమామ కూతురు అనూష తో గత సంవత్సరం కాలంగా ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నాడు. వీరు హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హైదరాబాదుకు వెళ్లి అనూష తల్లిదండ్రులతో మాట్లాడారు. పెళ్లి విషయం తర్వాత మాట్లాడదాం అని అక్కడి నుండి పంపించారు. ఈనెల 21న అనూష మేనమామలు నర్సిములు, శేఖర్ అనిల్ వద్దకు వచ్చి దుర్భాషలాడి మా మేన కోడలుతో మాట్లాడితే నిన్ను మీ నాన్నను చంపేస్తామని బెదిరించారు. ప్రేమించిన అమ్మాయిని తనకు కాకుండా చేస్తారని మనస్థాపనికి గురై పాతూరు సమీపంలో ని గుడి సమీపంలో పురుగుల మందు సేవిచాడు అటుగా వెళుతున్న గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడినుండి గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అక్కడినుండి ములుగు మండలం లక్ష్మక్క పల్లి లోని ఆర్విఎం ఆస్పత్రికి తీసుకువచ్చారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి కిష్టయ్య ఫిర్యాదు మేరకు



కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఉన్న ఒక్క కొడుకు మరణంతో శోకసంద్రంలో కుటుంబీకులు ఒక్కగానొక్క కొడుకు పురుగుల మందు సేవించి మృతి చెందడంతో కుటుంబ సభ్యుల బోధనలు పలువురిని కంటతడి పెట్టించాయి. తండ్రికి తలకొరివి పెట్టాల్సిన కొడుకు కళ్ళముందే కాన రాణి లోకానికి వెళ్లిపోవడంతో మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఒక్క కొడుకని అల్లారు ముద్దుగా పెంచుకుంటే మాకు తీరని శ్లోకం మిగిల్చిపోయావు కొడుకా.. అంటూ తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోధిస్తుండడం పలువురు నీ కంటతడి పెట్టించాడు. మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు వేడుకున్నారు

# కేతకిలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి





**–జూనియర్, సీనియర్ అసిస్టెంట్ లు లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు**

జహీరాబాద్, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గ్రామస్తులు భక్తులు విజ్ఞప్తి చేశారు. దేవాలయానికి సంవత్స రానికి దాదాపు రూ .4 కోట్ల ఆదాయం ఉన్న ఎలాంటి అభివృద్ధి నోచుకోవడం లేదు. దేవాలయంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల పోస్టులను ఖాళీగా ఉండడంతో కింది స్థాయి సిబ్బంది తో కేతకి ఆలయంలో పనిచేయడం జరుగుతుంది అని దీంతో ఇబ్బందులు పడుతున్నారని కింది స్థాయి సిబ్బందితో పనులు చేసుకోవడం సబబు కాదన్నారు. ఇక్కడకు మన రాష్ట్రం నుంచి కాకుండా ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక మహారాష్ట్ర గుజరాత్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. ఆలయం లో జూనియర్ సీనియర్ అసిస్టెంట్ లు లేకపోవడం తో భక్తులు ఎవరికి చెప్పుకో వాలో తెలియడంలేదని అనుకుంటున్నారు. ఇక్కడ కార్యనిర్వాహణ అధికారిగా పని చేస్తున్న శశిధర్ కు ఇతర ఆలయాలకు బాధ్యతలు అప్పగించడంతో పని భారము ఎక్కువైంది. ఇక్కడ జూనియర్ సీనియర్ అసిస్టెంట్ లు ఉన్నట్లు అయితే వారే బాధ్యతగా పనిచేయడానికి సులువుగా ఉంటుంది అని దేవదాయ శాఖ అధికారు లు ప్రత్యేక చొరవ తీసుకొని ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్

**మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్**

జహీరాబాద్, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )



బిఆర్ఎస్ ఝరాసంగం గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో 2 లక్షల ఋణ మాఫీ చేస్తాం 15 వేలు ఎకరాకు రైతు పెట్టుబడి సాయం కింద ఆర్థిక సహాయం చేస్తాం అని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రుణ మాఫీలో కొర్రీలు పెట్టి కేవలం రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేయడం సిగ్గుచేటు వెంటనే ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలి యాసంగి రబీ సీజన్ల పెట్టుబడి సాయం వెంటనే రైతుల ఖాతాలలో వేయాలని డిమాండ్ చేశారు.

# స్వేచ్ఛ హాస్పిటల్ గుర్తింపును రద్దు చేయాలి

**–సిపిఎం అర్బన్ నాయకులు కొండం సంజీవ్ కుమార్**



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట పట్టణంలోని స్వేచ్ఛ హాస్పిటల్ లో ఓ పేషెంట్ కు డాక్టర్ తో కాకుండా సిబ్బందితో ఆపరేషన్ చేయించారని ఆరోపించారు. సిపిఎం అర్బన్ నాయకులు కొండం సంజీవ్ కుమార్. బుధవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్వేచ్ఛ హాస్పిటల్ లో దండు రేణుక అనే పేషెంట్ కడుపు నొప్పితో హాస్పిటల్ అయిందని తెలిపారు. గర్భసంచి ఆపరేషన్ డాక్టర్ తో కాకుండా కిందిస్థాయి సిబ్బందితో ఆపరేషన్ చేయడం వల్ల వైద్యం వికటించి మృతి చెందిందన్నారు ఈ ఘటనపై వెంటనే డిఎంహెచ్వో వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో మహిళ మృతి



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తేలు మహేశ్వరి(40) ఈ నెల 19 న జ్వరంతో బాధ పడుతూ చికిత్స నిమిత్తం దుద్దెడలోని ఆర్.యం.పి డాక్టర్ ఆంజనేయులు దగ్గరికి వెళ్లగా అతను ప్రథమ చికిత్స అనంతరం సిద్దిపేటకు తీసుకు వెళ్ళమని చెప్పాడు. కుటుంబ సభ్యులు సిద్దిపేటలోని మెడికేర్ ఆసుపత్రికి అక్కడి నుండి వంటిమామిడి ఆర్.వి.యం ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. 24 న రాత్రి 10 గంటలకు చికిత్స పొందుతూ మహిళ చనిపోయింది. తన భార్య ఆరోగ్యం బాగలేక చనిపోయిందని మృతురాలి భర్త తేలు నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం అనంతరం మృతురాలి శవాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

## అండర్ - 19కి ఎంపికైన దుద్దెడ యువకుడు

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డిలో నిర్వహించిన అండర్– 19 రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టు ఎంపిక పోటీలో కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ కుమారుడు అనంతుల గణేష్ ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ఎంపిక కావడం పట్ల సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారునికి అతని తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరింత రాణించి ఇండియా క్రికెట్ కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# జగదేవపూర్ ఎంఈఓగా మాధవరెడ్డి



జగదేవపూర్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండల విద్యాధికారిగా ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలకు విద్యాధికారులను నియమించడంతో జగదేవపూర్ మండలానికి ఇటిక్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డిని ఎంఈఓ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థ మెరుగు కోసం తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. పది ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య భోజనం లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ని

# మంత్రి పర్యటన విజయవంతం చేయండి

-మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి

తొగుట సెప్టెంబర్25 (ప్రజా జ్యోతి ):



దుబ్బాక నియోజకవర్గ లోని కోమటి రెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం ఉదయం 11:00 గంటలకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జీ మంత్రి కొండ సురేఖ మరియు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరు కానున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు స్వామి తెలిపారు. కార్యక్రమానికి తొగుట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల ఆదాయ వ్యయాల పై ఆడిట్



జహీరాబాద్, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండలంలోని గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల ఆడిట్ ప్రారంభమైంది. ఆదాయ, వ్యయాల పై అధికారులు లెక్కలు తీస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీలు చేసిన ఖర్చులు, వాటికి సంబంధించిన బిల్లులు, ఓచర్లు సరిగ్గా ఉన్నాయో, లేవో పరిశీలించారు. ఝరా సంగం మండల వ్యాప్తంగా 33 గ్రామ పంచాయతీ ఉండగా మంగళవారం మేదపల్లి, నర్సాపూర్, దేవరంపల్లి, గంగా పూర్, కప్పాడ్ గ్రామాలకు సంబంధించిన ఆడిట్ జరిగినట్టు ఆడిటర్ శంకర్ తెలిపారు. ప్రతిరోజు 5 గ్రామాలకు సంబంధించిన ఆడిట్ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఐకెపి మహిళా సంఘాల్లో పనిచేస్తున్న ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి చెందాలి



జహీరాబాద్, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )

ఐకెపి మహిళా సంఘాల్లో పనిచేస్తున్న ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి చెందాలి అని డిపిఎం జయశ్రీ రాజ్ అన్నారు. మంగళవారం ఝరాసంగం మండల మహిళా సమైక్య భవనంలో మంగళవారం ఝరాసంగం, రాయికోడ్ మండలాల ఐకెపి సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఇందిరా మహిళాశక్తి, మైక్రో ఎంటర్ప్రైజెస్, సంస్థ ద్వారా అందించే యూనిట్స్,అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం బాలకృష్ణ,నర్సింలు, సీసీలు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం ఇన్చార్జ్ ఎంఈఓ గా ధనుంజయ్

అల్లాదుర్గం సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం మండల విద్యాధికారిగా ధనుంజయ్ నియమితులయ్యారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయంలో చార్జి తీసుకున్నారు. అల్లాదుర్గం జె పి పి హెచ్ ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు గ విధులు నిర్వహిస్తున్న ఆయనను జిల్లా విద్యాధికారులు ఎంఈఓ గా బాధ్యతలు అప్పగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని, ఉపాధ్యాయ సమస్యలు ఉంటే పరిష్కరిస్తానని తెలిపారు.

**ఘనంగా సన్మానం**

ఎంఈఓ గా ఎంపికైన ధనుంజయ గౌడ్ ను జడ్.పి.హెచ్.ఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉపాధ్యాయ బృందం శాలువతో ఘనంగా సత్కరించారు. విద్యాపరంగా మండలాన్ని జిల్లాలోనే ఉత్తమ మండలంగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, పిచ్చయ్య, వీరప్ప, శ్రీనివాసరావు, అర్జున్, కృష్ణ, స్వప్న, సి ఆర్ పి వేణు మాధవరెడ్డి తదితరులున్నారు.



# కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం





-ప్రిన్సిపాల్ రవీంద్ర

మెదక్ ( ప్రజాజ్యోతి ) 25,సెప్టెంబర్(2024)

ప్రభుత్వ మెడికల్ కళాశాల మెదక్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర తెలిపారు.బుధవారం మెదక్ వైద్య కళాశాల తరగతులకు సంబంధించి ప్రిన్సిపల్ రవీంద్ర మాట్లాడుతూ 2వ రౌండ్ నేషనల్ పూల్ కౌన్సెలింగ్లో 07 మంది విద్యార్థులకు గాను 4 మంది విద్యార్థులు జీఎంసీ మెదక్లో , ఇద్దరు కేరళ నుండి, ఒకరు హర్యానా మరియు రాజస్థాన్ నుండి రావడం జరిగింది అన్నారు. కళాశాలకు కావలసిన అన్ని ఫ్యాకల్టీ లను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందన్నారు నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మెదక్ ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరపున సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# భారతదేశం ఒక స్వతంత్ర, స్వావలంబన దేశంగా ఎదగాలన్న వ్యక్తి దీన్ దయాల్

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్**

**అందోలు, సెప్టెంబరు25 (ప్రజాజ్యోతి):**

అంతర్యాతీయ యవనికపై భారతదేశం ఒక స్వతంత్ర, స్వావలంబన దేశంగా ఉండాలి బలంగా విశ్వసించిన వ్యక్తి పండిత దీన్ దయాల్ అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ అన్నారు. అందోలు మండలం జోగిపేటలోని బిజేపీ పార్టీ కార్యాలయంలో బుధవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ108వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోగిపేట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ దీన్ దయాల్ వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన గల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారం అని, వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారతదేశం ఆధారపడ కూడదని సందేశాలు ఇస్తూ ప్రజలను చైతన్య పరిచిన వ్యక్తి అని పేర్కొన్నాడు. స్వాతంత్ర్యానంతర పాశ్చాత్యీకరణ నుండి భారత్ బయటపడటానికి ఇది



అత్యవసరం అని దీన్‌దయాల్ అభిప్రాయపడ్డారని అన్నారు. కార్యక్రమంలో జోగిపేట కౌన్సిలర్ ఉల్వల మాధవి వెంకటేశం, జగన్నాథం, గుండెగళ్ల నర్సింహులు, మహమ్మద్ ఖలీల్, శ్రీరామ్, హరీష్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం





**-మహిళా సంఘాల సభ్యులు 100% అక్షరాస్యత సాధించాలి**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి ) 25, సెప్టెంబర్,**

మహిళా సాధికారతే లక్ష్యంగా జిల్లా సమైక్య ప్రగతి పథంలో ముందుకు పోవడం శుభ పరిణామమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్ లో మెదక్ జిల్లా సమాఖ్య 7వ వార్షిక సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరైనరు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 13063 మహిళా సంఘాల గ్రూపులు కలవని 2024-25 సంవత్సరంలో 214 కోట్ల రుణాలు అందించడం జరిగిందని, మహిళా సంఘాల సభ్యులు 100% అక్షరాస్యత సాధించాలని మహిళ ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా ముందుకు పోతూ సామాజిక కార్యక్రమాలు అయిన బాల్య వివాహాలు జరుగ కుండా చూడాలని, వరకట్న నిషేధం జరిగేలా చూడాలి అన్నారు. తీసుకున్న రుణాలు వినియోగ అవసరాలకు వాడకుండా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలి అని, వచ్చిన ఆదాయంతో వినియోగ అవసరాలు తీర్చుకోవాలి అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వివో ల ద్వారా సమర్ధ వంతముగా నిర్వహించాలి అన్నారు. ఈ సర్వ సభ్య సమావేశంలో 2023-24 వార్షిక సంవత్సరంలో లో జిల్లా సమాఖ్య ద్వారా అమలు పరచిన కార్యక్రమాల నివేదిక చదివి వినిపించడం జరిగిందన్నారు.వార్షిక లెక్కలకు మరియు 2024-25 వార్షిక సంవత్సరంలో చేయబోవు ప్రణాళికకు మహాసభ ఆమోదము తెలిపింది అన్నారు. అనంతరం 2023-24 వార్షిక సంవత్సరము లో ఉత్తమ ప్రతిభ కనబరచిన తూప్రాన్, మనోహర బాద్, చెగుంట, నర్సాపూర్, హవేలీ ఘనపూర్,మెదక్ మండలాల అధ్యక్షురాళ్ళను మరియు సంబధిత మండల ఎపిఎం లను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి, మెమోంటో లు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సిఎచ్ శ్రీనివాస్ రావు ,అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. సరస్వతి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నవనీత , జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు మండల సమాఖ్య ల పదాది కారులు, జిల్లా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్చారం మండల విద్యాధికారిగా సత్యనారాయణరావు

**కొల్చారం ( ప్రజాజ్యోతి )**

రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు బుధవారం నాడు కొల్చారంమండలవిద్యాధికారిగా అంసాన్ పల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అయినటువంటి పి. సత్యనారాయణ రావు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ రావు మండల సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి కుమార్, రాములు, శ్రీనివాస్ శాలువాతో సత్కరించి స్వాగతంపలికారు.అనంతరం మండలంలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధర్ తో పాటు అన్ని ఉపాధ్యాయసంఘాలనాయకులుశాలువాతోసత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్



ప్రధానోపాధ్యాయులు మండల వనరుల సిబ్బంది ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ జయంతి పురస్కరించుకొని రోగులకు పండ్లు పంపిణీ



**అల్లాదుర్గం సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం పండిత్ దీన్ దయాల్ జయంతి పురస్కరించుకుని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం రోగులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గొప్ప మేధావి అని ఆయన ఆశయాలను యువత పాటించాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ సందర్భంగా బిజెపి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సిహెచ్ ఆంజనేయులు, సురేష్, అనిల్, శేఖర్, తదితరులున్నారు. అలాగే బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులు కాల రాములు, తదితరులు దీన్ దయాల్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## టేక్మాల్ ఇంచార్జీ మండల విద్యాధికారి గా సుజాత

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**



ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇంచార్జీ మండల విద్యాధికారి గా సుజాత నియమితులయ్యారు. అనంతరం ఎంఆర్సీ లో బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న సుజాత బుధవారం రోజున అదనపు మండల విద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎం ఇ ఓ మాట్లాడుతూ విద్యా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## గణేష్ లడ్డు కైవసం చేసుకున్న వెంకటేష్ గుప్తా

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్25**



గల్లీకా గణేష్ కొత్త కాలనీలో రాత్రి కౌడిపల్లి కి చెందిన ప్రముఖ వర్తక వ్యాపారి, శీనన్న యువసేన సభ్యులు నాన్న వెంకటేశం గుప్తా రూ.21116 వీళ్లకు వినాయకుని లడ్డు కైవసం చేసుకున్నాడు. వినాయకుని లడ్డుకు పెద్ద మొత్తంలో యువకులు పోటీ పడగా వెంకటేశం గుప్తా కైవసం చేసుకునేవాడు. నిత్య పూజలు అందుకున్న వినాయకుని లడ్డు కైవసం చేసుకోవడం పట్ల యువకులు, ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా గల్లీ కా గణేష్ కొత్త కాలనీ వినాయకుడు నిమజ్జనం లడ్డూ వేలం అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

## ఉత్సవ నిర్వాహణ రూ.1.90 లక్షలు



పాపన్నపేట,సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.విజయదశమి దేవిశరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు దేవాలయానికి విద్యుత్ అలంకరణ,గోకుల్ షెడ్ లో మండప అలంకరణ,తదితర సామాగ్రి సరఫరాకై బుధవారం ఆలయ కార్యాలయంలో జరిగిన సీల్డ్ టెండర్ లో అంజిరెడ్డి రూ.1.90 లక్షలకు ఈహక్కును దక్కించుకున్నారు.ఇందులో భాగంగా ఆలయ ఈవో చంద్రశేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పెద్ద శంకరంపేట మండల విద్యాధికారిగా డి వెంకటేశం

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి



రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు పెద్ద శంకరం పేట మండల విద్యాధికారిగా డి వెంకటేశం నియమితులయ్యారు. బుధవారం పేట ఎం ఆర్ సి లో మండల విద్యాధికారిగా వెంకటేశం బాధ్యతలు స్వీకరించారు.. పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా... మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహించడంతోపాటు ప్రస్తుతం మండల విద్యాధికారిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలోని విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## విద్యాధికారిగా ప్రతాప్ రెడ్డి బాధ్యతలు

పాపన్నపేట,సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):



పాపన్నపేట మండల విద్యాధికారిగా ప్రతాప్ రెడ్డి స్థానిక కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు.కాగా ఆయన పొడిచన్ పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా,మండల నోడల్ అధికారిగా ఉన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని ఆయా పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణతో విద్యాశాఖను ముందు వరుసలో ఉంచుతానని పేర్కొన్నారు.ఈసందర్భంగా వివిధ సంఘాల బాధ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయులు,సిబ్బంది..సురేందర్ గౌడ్,మహేశ్వర్,శ్రీనివాస్ రావు,వెంకట్ రాంరెడ్డి,పంతులు రాజు,సురేష్,బాలరాజు,మంగ నర్సింలు,బాలమల్లేష్,రమేష్,అనిల్,నవాజ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళ ఆర్థిక ఎదుగుదలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**-నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి**

నారాయణఖేడ్:

రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా ఎదుగుదలనే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి అన్నారు.నిజాంపేట్ మండల పరిధిలోని మునిగే పల్లి గ్రామంలో నిర్వహించినటువంటి మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తోంది, మహాలక్ష్మి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్ మరియు ఆడబిడ్డలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించింది మరియు గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఒక్క పేదవానికి 200 యూనిట్ల విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కిందని వారు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి రైతుకి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని ,ఏదో కొంత చిన్న చిన్న సమస్యల వల్ల కొంతమంది రైతులు రుణమాఫీ జరగలేదు, రుణమాఫీకి అర్హులైన రైతులందరికీ కూడా రుణమాఫీ తప్పకుండా మా ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల ఎంపీడీఓ రమేష్ బాబు.ఎంపీవో శ్రీనివాస్ ,నాగ జ్యోతి, మండల తాసిల్దార్,మరియు మండల నాయకులు మన్నే కృష్ణ.గోలి రాములు, మాజీ ఎంపీటీసీ లు రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ రాధాకిషన్ , మాజీ ఉపసర్పంచ్ జింకల వెంకటేష్. , గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధి కోసం దాతల సహకారం ప్రశంసనీయం

**-పీజీహెచ్ఎం మన్మధ కిషోర్**

నారాయణఖేడ్:



పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోని ఉంటారని వారి విద్యా అభివృద్ధి కోసం దాతలు నిరంతరం సహకారం అందించడం ప్రశంసనీయమని పీజీహెచ్ఎం మన్మధ కిషోర్ అన్నారు. బుధువారం నాడు జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలోని విద్యార్థుల క్రీడలకు అవసరమైన నాలుగు వాలీబాల్ లు, క్యారం బోర్డ్, పది చెస్ బోర్డులు, స్కిప్పింగ్ తాళ్లను,, 12 టేన్ని కాయిన్స్, ? 8 వేల విలువ గల సామాగ్రిని డాక్టర్ రాజయ్య చంద్రశేఖర్ ఆచార్య పూర్వ విద్యార్థి బోనాల ప్రశాంత్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అదేవిదంగా సంతోష్ సెట్ సహకారంతో మరో వాలి బాల్ ను అందజేశారు. ఈ విద్యా సంవత్సరం ఎన్నారై సహకారంతో ?30 వేల సౌండ్ సిస్టంను మరో ఎన్జీవో సహకారంతో ఆర్థిక అవసరాలు ఉన్న 50 మంది విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలు జామెట్రీ బాక్సులు దైనందిని అందజేశామన్నారు . మా పాఠశాలలొ 800 మంది విద్యార్థులకు దాతలు మరింత ముందుకు వచ్చి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ రాజయ్య, చంద్రశేఖర్ ఆచార్య, రాజశేఖర్, సంగ్రామ్ జైపాల్ రెడ్డి, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎన్నారై గుర్రపు మచ్చేందర్

నారాయణఖేడ్:



పట్టణంలోని నెహ్రూ నగర్ చెందిన ఇమ్మడి రాములు 10 వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎన్నారై గుర్రపు మచ్చేందర్ పూలమాలవేసి అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేదలకు ఏ అత్యవసరం వచ్చినా తన ట్రస్టుకు సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఇమ్మడి వెంకమ్మ మాజీ వార్డ్ మెంబెర్,ఇమ్మడి నర్సింలు మున్సిపల్ కాంట్రాక్టర్, ఇమ్మడి మల్లేశం, జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, %ూవీజ% మాజీ వైస్ చైర్మన్ బాసిత్, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నమ్లీ మేట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, నారాయణఖేడ్ మండల తాజా మాజీ జెడ్పిటిసి ఉమ్మడి మెదక్ జిల్లా SC, ST విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నారాయణఖేడ్ మండల బారాస పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాగలిగిద్ద మండలం మాజీ వైస్ MPP పండరి యాదవ్, కంగ్టి మండల్ భారస అధ్యక్షులు ఎస్కి గంగారం ముదిరాజ్, ర్యాలమడుగు మాజీ MPTC ఆర్మ్య నాయక్, కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, కంగ్టి మండలం బారాస మాజీ అధ్యక్షులు విశ్వనాథ్, జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, పరశురాం రెడ్డి, పండరి ముదిరాజ్, జగతి రాజు షేల్గిరా తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పనిచెయ్యరు, ప్రజలు చేస్తే కూల్చేస్తారు

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి )

గాజులరామారం డివిజన్,రావినారాయణ రెడ్డి నగర్ లో గత నెల కురిసిన వర్షాలకు అక్కడి చెరువులు,క్వారీలు కబ్జాలకు గురికావడం వల్ల నీరు రోడ్లపై చేరడమే కాకుండా,లోతుగా ఉన్న గల్లీలో నేటికీ వరదలా ప్రవహిస్తుండటంతో రోడ్డుపై పాకూరు చేరి అనేక మంది గాయాలు కావటం జరగటం వల్ల ప్రజలే నీరు వెళ్ళడానికి కొద్దిగా మరమత్తులు చేసుకుంటే వచ్చి మునిసిపల్ వాళ్లు కులగొట్టడం,ఏ ఈ ని అడిగితే మాకు తెలియకుండా జరిగిందని అనడం హాస్యాస్పదమని అన్నారు. గత నెలలో మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి సమస్యను చూసి పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు పరిష్కరించలేదని చిన్న సమస్యను పరిష్కరించడానికి ఎన్ని నెలలు కావాలని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల మధ్య గొడవలకు దారితిస్తుందని ఎద్దేవా చేశారు. అధికారుల పని తిరు ఈ ప్రభుత్వం పై ప్రజలో వ్యతిరేకత తీసుకువస్తుందని ఇలాంటి అధికారులను ప్రభుత్వం గుర్తించి నిరంతరం నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారడ్డి ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఫోన్ లిఫ్ట్ చెయ్యట్లేదని,అలాంటి



అధికారి ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని అన్నారు. ఇప్పటికైనా పరిష్కరించకపోతే ప్రజలతో మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానికులే మళ్ళీ రోడ్డును శుభ్రం చేసుకొని నీటిని మల్లించారు. ఈ కార్యక్రమంలో బస్తి వాసులు శ్రీనివాస్, శ్రీహరి,స్వామి, వరలక్ష్మి, మాధవి,ప్రమీల,శోభ,మిన్నె,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- కౌకుంట్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ ఇనాయత్
- తన కొడుకు పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ



చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కౌకుంట్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ ఇనాయత్ అన్నారు. బుధవారం తన కొడుకు అబ్దుల్ అర్హాన్ రెండవ పుట్టినరోజు సందర్భంగా కౌకుంట్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 60 మందికి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు షాప్ నర్స్, ఉర్దూ మీడియం పిల్లలకు పలకలు బల్పాలు అంగన్వాడి 1 2 కేంద్రంలో 40 మంది పిల్లలకు పలకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన కొడుకు పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ ఇతరత్రా సామాగ్రిని పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కే రాజు, మహమ్మద్ గౌస్, తలారి మహేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, అంగన్వాడి టీచర్లు పుష్ప, బొజ్జ సత్యనారాయణ, దుగ్గ రత్నం, బసరాజు, వడ్డే రవి, మల్లేష్ గౌడ్, మహమ్మద్ ఇమ్రాన్, అంగన్వాడి ఆయాలు నారే గూడెం కవిత సహారా బేగం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంథన్ పాఠశాల విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):

మంథన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు వేశారు. ఐఎస్పీ చేంజ్ మేకర్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా 9వ తరగతి ఐజీసీఎస్ఈలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు పేపర్ రీసైక్లింగ్, సస్టైనబిలిటీపై దృష్టి సారించారు. పాఠశాలలో ఉన్న కాగితపు వ్యర్థాలను తగ్గించడంలో భాగంగా రీసైకిల్ ద్వారా వస్తువులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా గౌలిదొడ్డిలో ఉన్న కేశవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం విరాళాల డ్రైవ్, వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు కాగితపు వ్యర్థాలు సేకరించి.. వాటిని ముక్కలు చేసి గుజ్జుగా మార్చారు.ఆ గుజ్జు తర్వాత కాగితంగా రూపాంతరం చెందింది.ఈ కాగితం బొమ్మలు, శిల్పాలు, అలంకార వస్తువులు తయారు చేయడానికి మూల పదార్థంగా పని చేసింది. ఈ బొమ్మలను కేశవ్ నగర్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు..రీసైకిల్ చేసిన మెటీరియల్‌తో బొమ్మలు తయారు చేయడం, అంగన్‌వాడీ పిల్లలు వాటిని అందుకోవడం చూసిన ఆనందం మాటల్లో చెప్పలేను.ఇది మరింత బాధ్యతగా,స్పృహతో ఉండాలని మాకు నేర్పింది' అని ఈ ప్రాజెక్టులో పాల్గొన్న ఒక విద్యార్థి తెలిపారు.ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల అంకితభావంప్రశంసనీయమన్నారు.సృజనాత్మకత, పర్యావరణంపై బాధ్యతను ప్రోత్సహించే అర్థవంతమైన ప్రాజెక్ట్‌లను మా విద్యార్థులు చేపట్టడం ఆనందదాయకం అన్నారు.ప్రాజెక్ట్ గో కురిన్'కింద



Manthan School students recycling paper to creative paper mache toys and decorative items, at Gowlidoddi Keshav Nagar Government School, towards environmental conservation with their 'Project Go Kurin' focusing on paper recycling and sustainability.

విద్యార్థులు చేసిన ఈ పని సానుకూల మార్పును సృష్టిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. పచ్చదనం, స్థిరమైన ప్రపంచానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజల అందరికీ అందుబాటులో ఉంటా-

-కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి:



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి):

ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు తీసుకోవడం ముఖ్యం కాదు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు అదేవిధంగా పేదలకు తాను అండగా ఉంటానని వారీ సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఎస్ జీ టి ఉపాధ్యాయులు

సంగారెడ్డి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండల ఎస్ జి టి ఉపాధ్యాయులు జీవో ఎంఎస్ నంబర్ 25 సవరించి గతంలో బదిలీ,ఇంకా రిలీవ్ కానటువంటి ఉపాధ్యాయులను వారి కొత్త స్థానాలకు పంపాలని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి, కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కిరాథ్ అలీ గారికి బుధవారం మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు నష్టపోకుండా కొత్త డీఎస్సీ నియామకాలు జరిపి, బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని పి ఆర్ టి యు రాయికోడ్ మండల అధ్యక్షుడు యాదవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం, ప్రశాంత్, నాగభూషణం, రాహుఫ్, అరుణాజ్యోతి, అనిత తదితరులు ఉన్నారు.



# పుల్కల్లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



పుల్కల్ మండలం సెప్టెంబర్ 25ప్రజా జ్యోతి

పుల్కల్లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు కుమ్మరి పండరి మాట్లాడుతూ జాతి పునర్ నిర్మాణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు విదేశీ వస్తువుల పైన ఆధారపడితే నవభారత నిర్మాణం సాధించలేమన్నారు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తే దేశ ఆర్థిక ప్రగతికి పునాదులు వేయచ్చు అన్నారు పండించేది ఇలాంటి సిద్ధాంతాలే అన్నీ కూడా అని అన్నారు ఈ కార్యక్రమంలో యువ మోర్చా అధ్యక్షులు మహేందర్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీశైలం ఓబిసి మోర్చా అధ్యక్షులు నర్సింలు మహేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ ఏబీ బర్ధన్ కు ఘన నివాళులు



అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)

సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండలసమితి కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి ఆధ్వర్యంలో కుంట్లూరు పరిది రావి నారాయణరెడ్డికాలనీ ఫేస్-2 కమ్యూనిస్టు పార్టీ కురువృద్ధుడు బొంబాయి మాజీ శాసనసభ్యుడు,మాజీ పార్లమెంట్ మెంబర్ కామ్రేడ్ ఏబి బర్దన్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఐ పార్టీకి ఏఐటియుసికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని వారి ఆదర్శ రాజకీయ జీవితం నేటి తరం శ్రేణులు ఆయన బాటలో నడవాలన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్,దాసరి ప్రసాద్ నవనీత,నారాయణ,పుల్లయ్య నారాయణరెడ్డి బిక్షపతి తైలి మధు, నిరంజన్ చందన దేవమ్మ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రంలో మూడు నాలుగు పంటలను పండించాలి





- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- తాళ్ల శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే

చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):

వ్యవసాయ క్షేత్రంలో మూడు నాలుగు పంటలు పండించడం రైతులకు ఎంతో లాభమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం పోతుగల్ రెవెన్యూ (శ్రీ కృష్ణ దేవాలయం వద్ద) తాళ్ల శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. అనంతరం శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... హార్టికల్చర్ పామ్ ఆయిల్ తోటలు తోట పంటలు కూరగాయలు వ్యవసాయ శాఖ రైతులు ఆర్థికంగా నిలబడాలంటే వ్యవసాయ క్షేత్రంలో మూడు నాలుగు రకాల పంటలను సాగు చేయాలని సూచించారు. తద్వారా ఒక పంట ద్వారా నష్టం వాటిలిన ఇతర పంటల ద్వారా ఆర్థిక భరోసా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,



పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉద్యాన శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలుకల్పించాలి

విద్యాశాఖ డైరెక్టర్ను కలిసిన ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి

ఉప్పల్ 25 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈ వి నర్సింహ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు ఎమ్మెల్యే బండారి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని టీచర్లు లేని స్కూల్స్ లో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని అదనపు తరగతి గదులు నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఈ వి నర్సింహ రెడ్డి ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం సమర్పించారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల గల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చిల్కానగర్ డివిజన్లోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో 560 మంది పిల్లలు చదువుతున్నారని వారికి ఉపాధ్యాయుల కొరత ఉందని ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ ,ఇంగ్లీష్ ,గెజిటెడ్ హెడ్మాస్టర్ , లేక విద్యార్థులకు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డి కి తెలపడం జరిగింది వెంటనే డీ ఓ ఈ నరసింహారెడ్డి ఎమ్మెల్యే ఇచ్చిన రిప్రజెంటేషన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్కి మరియు జిల్లా డిఇఓ కి ఎందుస్ చేస్తూ పంపించడం జరిగింది అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థలకు చేరిన పాఠశాల తరగతి గదులను నూతన తరగతి గదులు నిర్మించాలని లక్ష్మారెడ్డి గారు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇచ్చిన ప్రతిపాదనను వెంటనే సిఇ కి



ఎండోస్ చేస్తూ ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇవే కాకుండా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని డి ఓ ఈ నర్సింహా రెడ్డి ఎమ్మెల్యే కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు శాఖ మహాసభలో జెండా ఆవిష్కరించిన

**- మండల కార్యదర్శి ఎం. శంకర్**
**- ఏకగ్రీవంగా శాఖ కార్యదర్శిగా కృష్ణా నాయక్ ఎన్నిక**



**బాలానగర్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో సిపిఎం పార్టీ శాఖ మహాసభ కూకట్ పల్లి మండలోని శ్రీశ్రీ నగర్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నూతన శాఖ కార్యదర్శిగా కె.కృష్ణా నాయక్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సిపిఎం పార్టీ జెండాను మండల కార్యదర్శి ఎం శంకర్ ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి అనంతరం మహాసభ ప్రారంభించారు. సభాధ్యక్షులుగా కె. శ్రీను వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గత మూడు సంవత్సరాల ప్రణాళికను ఉద్దేశించి కార్యక్రమాల రిపోర్టింగ్ కృష్ణా నాయక్ ప్రవేశపెట్టారు. రిపోర్టింగ్ కూడా శాఖలో ఏకగ్రీవంగా ఆమోదించబడిందని, సమీక్ష భవిష్యత్తు కర్తవ్యాలను సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కార్యదర్శి ఎం శంకర్, మండల నాయకులు కృష్ణా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడిగా పని సమిష్టి కృషితో పార్టీ ఆశయాలకు అనుగుణంగా సీతారాం ఏచూరి బాటలో నడవాలని వారు పిలుపునిచ్చారు. నియోంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన గళమెత్తాలని కోరారు. పార్టీ విస్తరించడానికి పలు అంశాలపై కృషి చేయవలసి ఉందని, భవిష్యత్తు కాలంలో అన్ని బస్తీలలో పార్టీని విస్తరింప చేయాలని ఈ విషయంలో అందరూ భాగస్వాములు అవ్వాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, అందులో భాగంగానే శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించిందని వారికి జేజేలు పలికారు. ఉద్యమాల పోరాటాలతోనే పార్టీ విస్తరణ జరుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులపై ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుందని భారతదేశంలో లౌకిక ప్రజా స్వామ్య రాజ్యాంగ పరిరక్షణను కాపాడాలని బీజేపీ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ధర్మారావు, శాఖ సభ్యులు, శివకుమార్, చిరంజీవి, బాలు, భాష తదితరులు పాల్గొన్నారు

# హయత్ నగర్ డిపో బస్సు ఢీకొని పారిశుద్ధ్య కార్మికురాలు దుర్మరణం

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



హయత్ నగర్ డిపో ఆర్.టి.సి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం ఫలితంగా వృద్ధురాలు నిండు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అబ్దుల్లా పూర్ మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లా పూర్ మెట్ షాడో హాస్పటల్ వద్ద బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అబ్దుల్లాపూర్మెట్ మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు బరిగల రాములమ్మ (67)ను హయత్ నగర్ ఆర్టీసీ బస్సు డిపో కు చెందిన బస్సు (టీఎస్ 07 యుఈ 5558) డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంగా దూసుకు వచ్చి ఢీకొట్టడం జరిగింది. దీంతో వృద్ధురాలి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలిని హుటాహుటిన చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రికి తరలించగా మృతి చెందడం జరిగింది. అబ్దుల్లా పూర్ మెట్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# మానవతావాది సంఘసంస్కర్త పండిత్ దీన్ దయాల్

**-పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో బీజేపి నాయకులు...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**



విశ్వ మానవుడు మానవతావాది సంఘసంస్కర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ 122 డివిజన్ బాగ్ అమీర్ బీజేపి కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ చిత్రపటానికి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సంధర్బంగా వారు ప్రముఖ రాజనీతజ్ఞుడు, మానవతావాది పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల విసి నివాళులర్పించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపి సీనియర్ నాయకులు డాక్టర్ నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఎంతోమందికి మార్గదర్శకుడు, కడు పేదరికంలో పుట్టి ఆత్మవిశ్వాసంతో అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి, తన ఆశయం కోసం, దేశం కోసం సర్వస్వం అర్పించిన వ్యక్తి దీన్ దయ ఉపాధ్యాయుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులకు సన్మానం




**చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కమిటీని నియమించింది. బుధవారం నూతన కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగారీ రాములు, డైరెక్టర్లు, మల్లేష్, హనీఫ్, పడాల రాములు ను ఏ ఆర్ రియల్ ఎస్టేట్ ఫుడ్ కోర్ట్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని నూతన పాలక వర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చెవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజీమ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ సలీం, మహమ్మద్ బషీర్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ప్రభుత్వం బాకీపడిన నిధులను వెంటనే విడుదల చేయాలి

**-పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ డిమాండ్**

**ఉప్పల్ 25 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**



రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది. సర్పంచ్ లు హాస్పిటల్లో ఉండి డబ్బులు లేక ఏడుస్తున్నారు. అని మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నాంపల్లి రాష్ట్ర కార్యాలయం లో విలేఖరుల తో మాట్లాడుతూ ఎన్ని అడ్డదారులు అయినా తొక్కి అధికారంలోకి వచ్చారు. సర్పంచ్ లకు బాకీ ఉన్న నిధులు అన్నీ వెంటనే విడుదల చేయాలి. ఉపాధిహామీ డబ్బులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వాటా ఇవ్వకపోవడం వల్ల అవికూడా విడుదల కావడం లేదు. గ్రామపంచాయితీలకు రావల్సిన రిజిస్ట్రేషన్ వాటా, మినరల్ డెవలప్మెంట్ ఫండ్ వాటా లాంటివి రాకుండా చేసారు. మరోపక్క కేంద్రం నుంచి వచ్చే నిధులు పక్కదోవ పట్టిస్తున్నారు. బాకీలు విడుదల చేయకపోతే మంత్రులను నిలదీయండి అని ఇదే రేవంత్ రెడ్డి అప్పుడు చెప్పారు. నువ్వు చెప్పిన మాటే నీకు అప్పజెప్పడానికి సర్పంచ్లు సిద్ధంగా ఉన్నారు. సర్పంచ్ లు చేసే ఆందోళనలకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. వారి ఆందోళనలో మేము క్రియాశీలకంగా పాల్గొంటాం. గ్రామ పంచాయితీలకు ఎన్నికలు సకాలంలో జరిగితేనే నిధులు వస్తాయి. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేక సమస్యలు పట్టించుకొనే నాథుడు లేకవల్లకాడుగా మారుతున్నాయి. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టు అయ్యింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కలిపిఇస్తామని మాట ఇచ్చారు. రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం.

# రోడ్లు ఫుట్ పాత్ లు ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న ఆక్రమణదారులపై జిహెచ్ఎంసి కొరడా





అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)

ఎల్బీనగర్ జోన్ వనస్థలిపురం రైతు బజార్ వద్ద రోడ్లు ఫుట్ పాత్ లు ఆక్రమించుకొని పూలు పండ్లు ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్న ఆక్రమణదారులపై జిహెచ్ఎంసి అధికారులు బుధవారం కొరడా ఝుళిపించారు. వనస్థలిపురం రైతు బజార్ సమీపంలోనే వాటర్ వర్క్స్ కార్యాలయం ప్రహరీ గోడను ఆక్రమించుకొని ఏర్పాటైన ఆక్రమణలను జిహెచ్ఎంసి అధికారులు పోలీసుల సహకారంతో తొలగించడం జరిగింది. ఈ క్రమంలో ఆక్రమణల తొలగింపును స్థానిక వ్యాపారులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే వనస్థలిపురం రైతు బజార్ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, ట్రాఫిక్ సాఫీగా కొనసాగేందుకు ఇక్కడ వ్యాపారులు నిర్వహిస్తున్న వారు స్వచ్ఛందంగా తొలగించుకొని ట్రాఫిక్ సాఫీగా కొనసాగేందుకు సహకరించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పెడచెవిన పెట్టడం జరిగిందని, ప్రజలకు ఏర్పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆక్రమణలను తొలగించడం జరిగిందని, భవిష్యత్తులో రోడ్లు ఫుట్ పాత్ లు ఆక్రమిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు.

## దేవాదాయ శాఖను రద్దు చేయాలని డిమాండ్

**- హిందూ ఆలయ పరిరక్షణ సమితి**



కల్హేర్ 25 సెప్టెంబర్ ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండల కేంద్రం లో దేవాదాయ శాఖను రద్దు చేసి, ఆలయాల నిర్వహణ బాధ్యతను సనాతన ధర్మ పరిరక్షకులకు అప్పగించాలని హిందూ ఆలయాల పరిరక్షణ సమితి కోరుతు . కల్హేర్లో తహశీల్దార్కు కె శివ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇచ్చారు. సంగమేశ్వర్ కరణం మాట్లాడుతూ.. హిందూ ఆలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న అన్యమతస్తులను ఉంటె తొలిగించాలని డిమాండ్ చేశారు. నూతన ఉద్యోగాల భర్తీలో అన్యమతస్తుల ప్రవేశాన్ని నిషేధించాలని విఘ్నేష్టి చేసారు పండరి పి విఠల్ దడితారా నాయకులు పాలు గొనారు

## విద్యుత్ శాఖ ద్వార పరిహారం చెక్కుల పంపిణీ



కల్హేర్ 25 సెప్టెంబర్ ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండల కేంద్రం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పీర్ల తాండాకు చెందిన హరి సింగ్, కల్హేర్ మండల్ కిష్టాపూర్కు చెందిన మల్లారెడ్డి నారాయణ, వాగ్దల్కు చెందిన సావినాయక్ సంభాదించ్ ఇనా పశువులు విద్యుత్ ఘటం మృతి చెందాయి. విద్యుత్ శాఖ నుంచి రూ.40 వేల వంతున పరిహారం మంజూరు అయింది. భాది థాకుటుంబాలకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి పరిహారం చెక్కులను అందించాడం జరిగింది . విద్యుత్ అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి) :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో తేదీ 28.9.2024 శనివారం నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉద్యోగమేళ నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన 19 సంవత్సరాలు నిండిన మహిళలందరూ హాజరు కావచ్చు అని అన్నారు. అర్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలియజేశారు. ఎంపికైన వారికి రంగారెడ్డి జిల్లాలోని కొంగరకలాన్ పరిధిలోగల ప్రముఖ కంపెనీలలో పని చేయడానికి అవకాశం వస్తుంది. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి వినతిపత్రం

**- అందజేసిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు**



(ప్రజా జ్యోతి సెప్టెంబర్25/ తలకొండపల్లి)

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక వెల్జాల్, పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని బుధవారం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా కు స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇప్పుడు ప్రజల వద్దకే పాలన అనే మన ప్రభుత్వంలో అయినాలి మా వెల్జాల్లి గ్రామం మూడు మండలాల ప్రజలకు తక్కువ దూరంలోనే ఉంటుంది కావున ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేసి వెల్జాల్ గ్రామ,పరిసర ప్రజల చిరకాల కోరిక తీర్చాలని మంత్రిగారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఉప సర్పంచ్లు, బి నర్సింలు, ఎంఎ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్, సీనియర్ నాయకులు సి .వెంకటరెడ్డి,పి. అశోక్ బాబు, మాజీ సింగల్ విండో డైరెక్టర్,తిరుమణి కృష్ణయ్య గౌడ్,యువ నాయకులు లకు మల్ల మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, పుల్జాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**- మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్**

**- ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి**



యాచారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని ఆయన రచించిన సిద్ధాంతాలనే ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టత కొరకు పాటుపడుతున్నారని మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ అన్నారు. పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళి అర్పించారు. రవీందర్ మాట్లాడుతూ.. దేశానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ చేసిన సేవల్ని స్మరించుకుంటూ అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్ల పల్లి జంగయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు గొరిగే బీరప్ప, మాజీ ఉపసర్పంచ్ పల్లపు నరేష్, విష్ణు మూర్తి పంతులు, సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ వారిచే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ పేద ప్రజలకు చేయూత ప్రజలు బాగుండాలని**

**(ప్రజా జ్యోతి సెప్టెంబర్25/ తలకొండపల్లి)**



వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నరంలి గ్రామంలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 171 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి రమేష్ నాయక్, మాల్య నాయక్, నరసింహ,ఆనంద్, రాములు,రాజు నాయక్, శంకర్ నాయక్,బుచ్చిరెడ్డి, చిన్న ఈదపురెడ్డి, చందు నాయక్,శ్రీశైలం, మల్లేష్, నరేష్ నాయక్, మల్లయ్య,ఎన్ మల్లయ్య, గ్రామ కార్యదర్శి రాజు నాయక్, జి మహేష్, వై మల్లయ్య,నరసింహ, కృష్ణమ చరి,సత్యనరి అర్షత్,లింగారెడ్డి,ఆశా వర్కర్లు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నాదని ప్రశ్నిస్తె గొంతు నొక్కుతారా

**ఉప్పల్ 25 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**



మేడ్చల్ నియోజకవర్గ మరియు ఘట్కేసర్ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ప్రశ్నిస్తే అధికార మందబలంతో గొంతు నొక్కే ప్రయత్నం చెస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు భారత దేశంలో అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత ప్రాంతం అయినందువల్ల ఇక్కడి ప్రజలు పెద్ద ఎత్తున వ్యవసాయం ద్వారానే తమ జీవనాన్ని సాగిస్తారు,జనాభాలో మెజారిటీగా ఉన్న ఈ రైతులను ఓటింగ్ యంత్రలుగా చూసే అవకాశవాద రాజకీయ నేతల స్వార్థం వల్ల వారి జీవితం రోజు రోజుకు కునారిల్లుతున్నాయి అని,గత ప్రభుత్వం రైతులను చేసిన మోసానికి ఆగ్రహంతో ఉన్న ఆ వర్గాన్ని ఓట్ల కొరకు రెండు లక్షల ఏకకాల రుణమాఫీ మరియు గతం కన్నా ఎక్కువ మొత్తం రైతు బంధు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఆయా హామీలకు పంగానామం పెట్టి వారి కన్నీటికి కారణం అవుతుంది అని విమర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి ,బుధవారం ఘట్కేసర్ మండల రైతు సహకార సంఘంలో అధికార పార్టీ నేతలను స్థానిక రైతులతో కలిసి రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు కేవలం ఘట్కేసర్ ప్రాంతంలో మాత్రమే రుణమాఫీ జరగపోవడం ఇక్కడి నేతల అసమర్ధతకు నిదర్శనం అని,అదే విధంగా పంట పెట్టుబడి సహాయం ఇవ్వాల్సిన సమయం దుక్కి దున్నే లేదా నాట్లు వేసే సమయం అయినప్పటికీ కాంగ్రెస్ మోసకారి బుద్ధితో వరి కోతల సమయంలో కూడా రైతుబంధు పూర్తి గా బంధు పెట్టినట్టుగా ఉన్న వ్యవహారాన్ని ఎండగట్టే ప్రయత్నం చేస్తుంటే అధికారుల అండతో ఇష్టారీతిన భయపెట్టే ప్రయత్నాలు చేయడం హేయనీయం అని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మోస ప్రాయచిత్తం చేసుకునేలా రైతు రుణమాఫీ మరియు రైతు బంధు ఎకరానికి 15000 రూపాయలు వెంటనే విడుదల చేయాలని లేని యెడల బిజెపి పార్టీ పక్షాన కాంగ్రెస్ పార్టీని ప్రజాక్షేత్రంలో నిలబెడతామని ఆయన హెచ్చరించారు.

# స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు

**-:జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**




శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇందిర మహిళ శక్తి స్కీమ్ లో భాగంగా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించటానికి శేరిలింగంపల్లి జోన్ లో ఉన్నటువంటి ప్రధాన కూడల(జంక్షన్స్) దగ్గర అలాగే పార్క్స్ లో కూడా క్యాంటీన్స్ ఏర్పాటు చేయాలని లింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పాలసీ పేరుతో మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడం కోసం బుధవారం అడిషనల్ కమీషనర్ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్) జిహెచ్ఎంసి వారితో మరియూ జోనల్ లో అని సర్కిల్ల ప్రాజెక్టు అధికారులతో కలిసి జడ్సీ ఉపేందర్రెడ్డి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదీకరులకు పలు సూచనలు చేసారు. ఆయన వెంట మీటింగ్ లొ, అడిషనల్ కమీషనర్ చంద్రకాంత్ రెడ్డి,ఆల్ ప్రాజెక్టు అధికారులు,డీసీ యూసఫ్ గూడ, జకీయ సుల్తానా,డిసి శేర్లింగంపల్లి సర్కిల్ ముకుంద రెడ్డి, మరియూ ఫైనాన్షియల్ అడ్వైజర్ సుధాకర్ , ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ విజయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ సర్కిల్ 19 యూసఫ్ గూడా సాల్మన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిలుక మధుసూధన్ రెడ్డిని కలిసిన

**- ఉద్యమనేత కొంతం యాదిరెడ్డి:**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి) :**

గడ్డి అన్నారం పండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియామకమైన చిలుక మధుసూధన్ రెడ్డిని బుధవారం తెలంగాణ ఉద్యమనేత కొంతం యాదిరెడ్డి తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాల్లాని అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అత్యంత సన్నిహితుడు, సోదరుడు చిలుక మధుసూధన్ రెడ్డిని గడ్డి అన్నారం పండ్ల వ్యవసాయ కమిటీ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో సేవలను అందించాలని, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రైతుల అభివృద్ధికి నిరంతరం పాటుపడాలని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధరను కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తనపై ఎంతో నమ్మకంగా వచ్చిన కొంతం యాదిరెడ్డికి, ఉద్యమనాయకులకు చిలుక మధుసూధన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చిలుక మధుసూధన్ రెడ్డిని కలిసిన వారిలో ఉద్యమకారులు బోసుపల్లి వీరేశ్ కుమార్, బాబులాల్, తదితరులున్నారు.

# నూతన ఎం.ఈ.ఓ కు ఘనంగా సన్మానం




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 25 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలానికి నూతన ఎం.ఈ.ఓ నియమితులైన రాంచంద్రయ్య బాధ్యతలు చేపట్టడంతో చౌడాపూర్ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కులకచర్ల మండల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కొత్త ఉమాపతి రెడ్డి,మక్త వెంకటాపూర్ నర్సింహా నాయక్,జరుపుల వెంకట్,కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటీ ఉపధ్యక్షులు ఎరుకలి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.వెంకటేష్,తొంబ చిన్నయ్య,బొర్ర రమేష్,సన్యాసి కృష్ణయ్య,మణికంఠ,సైదుపల్లి అంజి,నర్సింహా,శ్రీను,గూడెం సాయిలు,గోపాల్,అంగన్వాడీ టీచర్ కల్పనా,చెన్నమ్మ,అస్మాద్ బీ తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

-పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి





పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి): బిజెపి కార్యకర్తలతో పాటు అభిమానులు బిజెపి సభ్యత్వం తీసుకోవాలని పరిగి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి నియోజకవర్గ ప్రజలను కోరారు. పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలం రాకంచెర్ల గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి కిరణ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ సంకల్పించిన వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి బిజెపి ని బలోపేతం చేయడంలో ప్రజల మద్దతు కావాలని, బిజెపి లో చేరి పార్టీని శక్తివంతం చేయడం వల్లే అభివృద్ధి చెందిన దేశంగా భారత్ తయారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు, హరికృష్ణ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నస్కల్ వెంకటయ్య, బిజెపి యువ నాయకులు ప్రసాద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, జైశ్రీరామ్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో మిగులు సీట్ల భర్తీ కోసం అడ్మిషన్లు

– ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ నరేంద్రబాబు

వికారాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ కోర్సులలో ఐదవ విడతలో మిగులు సీట్ల భర్తీకి ప్రవేశాలు జరుగుతున్నాయని గవర్నమెంట్ ఐటిఐ వికారాబాద్ ప్రిన్సిపల్ ఆర్. నరేంద్రబాబు తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు సెప్టెంబర్ 28న ఉదయం 11 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ( ఇదివరకు జరిగిన విడుదలలో దరఖాస్తు చేసిన వారు మళ్ళీ చేయాల్సిన అవసరం లేదు) పదవ తరగతి ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అయితే కొన్ని కోర్సులకు మాత్రమే ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత అయిన విద్యార్థులు అర్హులని ఆ వివరాలన్నీ వెబ్సైట్లో పొందుపరిచినట్లు తెలియజేశారు. తేది 1-08-2024నాటికి 14 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులకు అర్హులని అ పై ఏ వయసు వారైనా దరఖాస్తులకు అర్హులే అన్నారు.అన్ని వర్జినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి%ట్టజూ://ఱ్‌.వశ్రీఖఅస్త్రుఅఖ.ద్రశీఙ.ఱఅ% వెబ్సైట్లో అప్లోడ్ చెయ్యాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఐ.టి.ఐ లలో ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు 28-09- 2024 ఉదయం 11 గంటల వరకు ప్రతిరోజు ఐటిఐ ని సంప్రదించాలని మధ్యాహ్నం నిర్దిష్టమైన వారికి కౌన్సిలింగ్ చేయబడునని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. పై పద్ధతిన ప్రతిరోజు 28-9-2024 వరకు జరుగుతాయని వివరాలకు 9177472488, 8555865421 9177954208 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిధులు, కేంద్ర ప్రభుత్వం నిధులు లేక గ్రామపంచాయతీలో ఇక్కట్లు





-సర్పంచుల పదవి ముగియడంతో పంచాయతీ కార్యదర్శుల పైన భారం

-సర్పంచ్ ఎన్నికలు లేక గ్రామాలలో నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులు

-సొంత డబ్బులు పెట్టుకొని గ్రామాల అభివృద్ధిలని నెట్టుకొస్తున్నామంటున్నా గ్రామ పంచాయతీ కార్యదర్శులు

-సర్పంచ్ ఎన్నికలు ఆలస్యం కావడంతో సమస్యలలో చిక్కుపోతున్న గ్రామాలు

నవాబుపేట్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ కార్మికులు కష్టపడి పని చేద్దామంటే ఓవైపు సెంట్రల్ ఫండ్ మరోవైపు స్టేట్ పండు రావడం లేదని కొన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ పదవి కాలం ముగియడంతో గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుంచి రావలసిన ఫండ్ రాకపోవడంతో గ్రామపంచాయతీ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పేర్కొన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలన్న సొంత డబ్బులు పెట్టుకొని గ్రామాలలో శానిటేషన్ చేయడం జరుగుతుందని అంటున్నారు. గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలన్న పంచాయతీ లో ఖజానా లేకపోవడంతో ముందుకెళ్ళలేని పరిస్థితి నెలకొందన్నారు. కొన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం... గ్రామపంచాయతీ లో ఖజానా ఉంటే పలు అభివృద్ధి పనులు చేయడానికి వీలు ఉండేదని ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ కార్యదర్శి ఒక లక్ష నుండి మూడు లక్షల వరకు సుమారుగా ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో బదిలీపై వేరే గ్రామాలకు వెళ్లడంతో గ్రామపంచాయతీలలో పలు అభివృద్ధి కోసం పెట్టిన డబ్బుల కోసం ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. సర్పంచుల పదవీకాలం ఎప్పుడైతే ముగిసిందో అప్పటినుంచి గ్రామపంచాయతీ కార్యదర్శులపై అభివృద్ధి పనుల భారం పెరగడం జరిగిందన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన పరిష్కరించాలంటే ఖజానా లేకపోవడంతో సొంత డబ్బులు పెట్టుకొని పరిష్కరించిన సుమారు 8 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురికవడం జరుగుతుందన్నారు. సర్పంచ్ ఎన్నికలు ఎంత ఆలస్యమవుతున్న కొద్ది అంత గ్రామాలలో అభివృద్ధి పనులు వెనుకబడిపోతున్నాయని ప్రస్తావించారు. గ్రామాలలో కొన్నిసార్లు శానిటేషన్ ఏ కాకుండా ఇతర ఇతర సమస్యలు ఏర్పడినప్పుడు వాటికోసం డబ్బులు వెచ్చించాలంటే కష్టమైన పరిస్థితి నెలకొందన్నారు. గ్రామాలలో సర్పంచులు లేక సర్పంచ్ ఎన్నికలు రాక తీవ్రమైన అష్ట కష్టాలు గ్రామపంచాయతీల పరిస్థితులు మారాయని కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిష్కరించమని కోరితే గ్రామపంచాయతీలో డబ్బులు లేవని సమాధానం చెబుతున్నారని ఆయా గ్రామాల రైతులు ప్రజలు పేర్కొన్నారు. చిన్న చిన్న రిపేర్లకు మా సొంత డబ్బులు పెట్టుకొని చేపిస్తున్నామని పెద్ద పనులు చేపియాలంటే గ్రామపంచాయతీలో నిధులు లేవని సమాధానం ఇస్తున్నారని కొంతమంది గ్రామస్తులు ఆరోపించారు. సర్పంచులు ఉంటేనే గ్రామపంచాయతీ ఖాతాలో డబ్బులు ఉంటాయా సర్పంచులు లేకపోతే గ్రామపంచాయతీ ఖాతాలో డబ్బులు ఉండవా అని పలువురు పేర్కొన్నారు. గ్రామం దేశం బాగుండాలంటే గ్రామం అభివృద్ధి చెందాలి గ్రామం అభివృద్ధి చెందితేనే మండలం అభివృద్ధి చెందుతుంది. మండలం అభివృద్ధి చెందితేనే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రాల అభివృద్ధి దేశ అభివృద్ధి కాబట్టి సాధ్యమైనంతవరకు గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆలోచించాలని మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు మరియు గ్రామస్తులు కోరారు.

## గోర్ సేన గోర్ శిక్వాడి ఆధ్వర్యంలో నోటబుక్స్ పంపిణీ

బషీరాబాద్ సెప్టెంబర్ 25ప్రజాజ్యోతి కుపన్ కోట్ , కాశీంపూర్ తండా , బద్దపూర్ తాండ,నంద్యానాయక్ తండా , జామ్లా నాయక్ తండ లలో గోర్ సేన గోర్ శిక్వడి ఆధ్వర్యంలో పెద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. పేద విద్యార్థుల అభివృద్ధికి గిరిజన గ్రామాల అభివృద్ధికి గోరు సేన గోర్ శిక్వాడి నిరంతరం పనిచేస్తుందని గోర్ సేన ప్రతినిధులు గోపాల్ నాయక్ కైలాస్ నాయక్ ధారాసింగ్ సికిందర్ విజయ్ తదితరులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మౌలానా, ఉపాధ్యాయులు, సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల మరమత్తులను గాలికి వదిలేసిన అధికారులు





**-.కెనాల్ కు గేట్ వాల్ లేక వృధా అవుతున్న నీళ్లు**
**- 500 ల ఎకరాల ఆయకట్టు గల చెరువుకు ప్రత్యేక కేర్ టెకర్ లేక సమస్యలు**
**- హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్.ఎం హుస్సైని**

**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని అక్కమ్మ చెరువు కెనాల్ కు గేట్ వాల్ లేక పోవడం వలన చెరువులో నిల్వ ఉండాల్సిన నీరు ప్రతి సంవత్సరం వృధాగ వాగులో వెళ్తున్నాయి అని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్.ఎం హుస్సైని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఇరిగేషన్ శాఖ అధికారులు ఏఇ రాత్రి 8:00 ప్రాంతంలో చెరువును సందర్శించి సమస్యను ఉన్నత అధికారులకు తెలియజేసారు. అయినా కూడా ఇప్పటి వరకు కెనాల్ గేట్ వాల్ మరమత్తులకు నోచుకోలేదని అన్నారు.

గతంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండవిశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని చెరువుకు అధిక నిధులు కేటాయిస్తానని మాట ఇచ్చారని, ఆయన కూడా ఈ విషయం పై దృష్టి సారించి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని అన్నారు. 500 ల ఎకరాల ఆయకట్టు గల చెరువుకు ప్రత్యేక కేర్ టెకర్ లేకపోవడం వలన కూడా చాల సమస్యలు వస్తున్నాయని ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే చెరువుకు ఒక నీరటిని నియమించి చెరువు సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఇప్పుడైనా కెనాల్ గేట్ వాల్ ను నిర్మించి చెరువులో ఉన్నా నీరు వృధా కాకుండా చూడాలని జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తరపున ఎస్.ఎస్.ఎం హుస్సైని జిల్లా అధికారులను కోరారు.

# ప్రభుత్వం కార్మికులకు, కర్షకులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**-కార్మికులకు కనీస వేతనాలు ప్రమాద బీమా కల్పించాలి**
**-రుణమాఫీ అందని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి**
**-అభివృద్ధి పేరుతో పేద రైతుల భూములను ఆక్రమించుకోవడం ఆపాలి**
**-మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండాలి**
**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మైపాల్**

**నవాబుపేట్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



కార్మికులకు కర్షకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బుధవారం నవాబుపేట్ మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నేడు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ప్రమాద బీమా ను కల్పించాలన్నారు. కార్మికుల విషయంలో ప్రభుత్వం రాజీ పడకుండా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబం గడవడం కూడా అతి కష్టంగా కార్మికులు పనిచేస్తున్న ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోవటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కార్మికులు పనిచేస్తున్నప్పుడు ప్రమాదవశత్తు ఏదైనా జరిగినప్పుడు బీమా సౌకర్యం కూడా వెంటనే కల్పించాలన్నారు. రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం రెండు లక్షల లోపు ఉన్నవారికి నేటికీ కూడా రుణమాఫీ కాలేనీ దుస్థితి ఉందన్నారు. రెండు లక్షల లోపు ఉన్న రైతులకు వెంటనే రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో నేటికీ సిసి రోడ్లు లేక వర్షాలకు బుర్దమయం అవుతున్న పరిస్థితులు కూడా ఉన్నాయి కాబట్టి సిసి రోడ్లు కూడా ప్రభుత్వం వేయాలని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో కూడా వసతులు లేక సతమతమవుతున్నారన్నారు. ప్రభుత్వం పాఠశాలలకు వెంటనే మౌలిక వసతులను కల్పించాలన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ భూములను తిరిగి తీసుకోవడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్నా పేదలకు పట్టాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు చెందిన ప్రభుత్వ భూములను అభివృద్ధి చేస్తామని పేరుతో వారి నుంచి భూములు లాక్కొని వారిని ఆ పంట పొలాల్లో నుంచి తొలగించడం సరైనది కాదని ఆరోపించారు. పేద రైతుల నుంచి తీసుకున్న ప్రభుత్వ భూములను తిరిగి పేదవారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పెన్షన్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తి చేసి నిరుపేదలకు ఇవ్వాలన్నారు. మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో మంచినీటి సౌకర్యంతో ఇబ్బందులు పెడుతున్న ఆ గ్రామపంచాయతీలకు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ప్రస్తుతం వస్తున్న సీజన్ వ్యాధుల పట్ల మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా మహాసభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుమార్, అంజయ్య, శివరాజ్, శివకుమార్, శ్రీను, గోపాల్, దుర్గయ్య, అంజయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కుళ్లిన పదార్థాలతో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ

**- ముఠా ను పట్టుకున్నా జిల్లా టాస్క్ ఫోర్స్, పరిగి పోలీస్ అధికారులు**
**- 938 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్, 200 కేజీల కుళ్ళిపోయినాఎల్లిపాయలు మొత్తం 1138 కేజిలు స్వాధీనం**
**- కల్తీ, నకిలీ పదార్థాలు తయారు చేసిన, విక్రయించినా కఠినమైన చర్యలు**
**-పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి**





**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి అదేశాల మేరకు పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి తోపాటు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో 24 సెప్టెంబర్ మంగళవారం న జిల్లా టాస్క్ ఫోర్స్ టీం అలాగే కుల్కచెర్ల పోలీస్ అధికారులు నమ్మదగిన సమాచారం మేరకు కుల్కచర్ల మండలం, చౌడాపూర్ గ్రామం లోని శశిధర్ కిరాణా దుకాణంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ అమ్ముతున్నారు అని, తెల్సుకొని కిరాణం దుకాణం లో తనిఖీ చేయగా నకిలీ, కల్తీ అల్లం వెల్లుల్లి డబ్బాలు లభించాయి. షాప్ యజమానిని (నిందితున్ని) విచారించగ అతను మహబూబ్ నగర్ లోని బాలకృష్ణ, వెంకటేశ్వర్లు ద్వారా కొనుగోలు చేయడం జరిగిందిఅని తెలపగా బాలకృష్ణ, వెంకటేశ్వర్లు లను అదుపులోకి తీసుకోని విచారించగ వారు కీసర మండలం లోని దామోదర్ రెడ్డి దగ్గర తీసుకోవడం జరిగింది అని తెలపారు. దామోదర్ రెడ్డి అదుపులోకి తీసుకోని విచారించి కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నా ముకుంద జింజర్ %ఊ% గార్లిక్ పేస్ట్ ఇండస్ట్రీ పైన రైడ్ చేయగా సుమారు 200 కిలోల కుళ్ళిపోయిన నాసిరకం అల్లం, వెల్లుల్లి పేస్ట్ తోపాటు తయారీకి ఉపయోగించే సిట్రిక్ యాసిడ్, ఏసిటిక్ యాసిడ్ అలాగే టెస్టింగ్ సాల్ట్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి తెలిపారు. కుళ్ళిపోయినా వివిధ కెమికల్స్ వేసి తయారు చేసిన మొత్తం 938 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్, 200 కేజీల కుళ్ళిపోయినా ఎల్లిపాయలు మొత్తం 1138 కేజిలు, టాస్క్ ఫోర్స్ టీం అధికారులు స్వాధీనం చేసుకొని కుల్కచర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితులు శశిధర్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు మరియు దామోదర్ రెడ్డి లను రిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కల్తీ,నకిలీ పదార్థాలు తయారు చేసిన, విక్రయించినా అట్టి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి అన్నారు. ఇట్టి కేసును ఛేదించడం లో పాల్గొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులను అదేవిధంగా కుల్కచెర్ల పోలీసులను జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి అభినందించారు.

# నేటి నుండి వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**

అక్టోబర్ 1 న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25వ తేదీ నుండి నుండి తేదీ అక్టోబర్ 1వ తేదీ వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి బి. క్రిష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు . కార్యక్రమాల వారిగా వివరాలు ఇలా ఉన్నాయని వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు , తల్లిదండ్రుల పోషణ సంక్షేమ చట్టం- 2007, పై అవగాహన కార్యక్రమం , ఆరోగ్య సంరక్షణపై గ్రామస్థాయిలోని పంచాయతి సెక్రటరీలకు, గ్రామ పెద్దలకు, తల్లిదండ్రుల పోషణ వయోవృద్ధుల టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ చివరగా అక్టోబర్ 1 తారీఖున జిల్లాస్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంతో కార్యక్రమంతో వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఉంటుందని జిల్లా సంక్షేమ అధికారిణి తెలిపారు.

# ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**బొంరాస్ పేట్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:**



మండల్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ డిమాండ్ చేస్తూ, ఎన్నికలు ఇచ్చిన మ్యానిఫెస్టోలో హామీలను అమలు చేయాలి మరియు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఎకరానికి 7500/-, రైతులకు పండించిన వరిధ్యానం పంటకు రూ. 500/- బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12000/-, కౌలు రైతులకు 15,000/-, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు..వరి ధాన్యానికి క్వింటాలుకు 500/- రూపాయలు బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారెంటీలను, అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఫారెస్ట్ భూమి ఆక్రమించారని హడావుడి







**-అధిక ఒత్తిడికి లోనైనా అధికారి**

**-ఫారెస్ట్ బీట్ అధికారికి అస్వస్థత**

**-ఆసుపత్రికి తరలించిన తోటి ఉద్యోగులు**

**తాండూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి :-**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ ఆటవి ప్రాంతంలోని తాండూరు ఫారెస్ట్ రేంజ్‌లో విధులు నిర్వహిస్తున్న బీట్ అధికారి పి.మల్లప్ప బుధవారం రోజు మైల్వార్ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు చెట్లు నరికి వేసి అట్టి భూమిని స్వాధీనం చేసుకునేందుకు చదును చేస్తున్నారని తెలిసిన వెంటనే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కి సమాచారం తెలియడంతో ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆదేశాల మేరకు పలువురు సిబ్బందితో కలిసి మైల్వార్ అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేసిన ప్రదేశానికి వెళ్లి చూడగా సుమారు 10 నుండి 15 ఎకరాల అటవీ భూమిలో ఉన్న చెట్లను తొలగించి గ్రామస్తులచే ఆక్రమించబడిందని ఆందోళనకు గురైన ఉద్యోగి అకస్మాతుగా చాతి నొప్పిరావడంతో కింద పడిపోయాడు . వెంటనే గమనించిన సహోద్యోగులు అపస్మారక స్థితిలోకి వెళ్లిన మల్లప్పను సుమారు రెండు కిలోమీటర్లు అటవీ లో నుండి మోసుకోని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారని తోటి సిబ్బంది వెల్లడించారు.. ప్రస్తుతం తాండూర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు.

# ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెఫ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న

**-యాలాల మాజీ జడ్పిటిసి శిబిరాల శ్రీనివాస్**




**యాలాల్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**

యాలాల మండల బాలికల పాఠశాలలో జెడ్పిటిసి సిద్దిరాల శీను వాస్ మాట్లాడుతూ సెల్ ఫోన్లు నుండి దూరంగా ఉండాలని అలాగే హెడ్ ఫోన్స్ చిన్నపిల్లలు ఉపయోగించరాదని పేర్కొన్నారు పిహెచ్సి వైద్యుల ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది సెల్ ఫోన్లు దూరంగా ఉండాలని డే ఆఫ్ డేఫ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డాక్టర్ భువనేశ్వరి సిబ్బంది విజయ్ సుశీల బసయ్య పాల్గొన్నారు పాల్గొన్నారు

# కారును ఢీకొన్న లారీ

**యాలాల్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**






యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ కట్టెల మిషన్ దగ్గర లారీ డ్రైవర్ అతి వేగంగా కారును ఢీకొట్టడం జరిగింది కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ఎలాంటి ప్రాణాన్ని జరగలేదు తాండూరు నుండి బషీరాబాద్ వెళ్తున్న లారీ మంతన్ గౌడ్ నుండి వికారాబాద్ కోర్టుకు వెళుతున్న కారు ను ఢీ కొట్టడం జరిగింది ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

# చిలుకూరులో బ్యూటీ పార్లర్ లో ఉచిత శిక్షణ

**- సంస్థ సంచాలకులు కే.రమేష్**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**

ఎస్బిఐ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ చిలుకూరులో బ్యూటీ పార్లర్ నేర్పించుటలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని ఆ సంస్థ సంచాలకులు కే.రమేష్ తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చిల్కూర్ లో తేది 05-10-2024 న కార్యాలయంలో లేదా క్రింద ఇవ్వబడిన ఫోన్ నెంబర్ల ద్వారా పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు చెందిన వారై ఉండాలని వయోపరమితి 19 సంవత్సరాల నుండి 45సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. శిక్షణా కాల పరిమితి 30 రోజులు ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఎస్ఎస్సి మెమో, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,బ్యాంక్ పాస్ బుక్ అన్ని జిరాక్స్ కాపీలు సమర్పించాలని తెలిపారు. ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి ,ఉచిత భోజన సౌకర్యం తో పాటు ఉచితముగా యూనిఫాం, టూల్ కిట్స్ ఇవ్వడం జరగుతుందని సంస్థ సంచాలకులు తెలిపారు. మిగతా వివరాలకు 8500165190, 7981951167 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



# నైపుణ్య అభివృద్ధికి డ్యూటీ మీట్ ల నిర్వహణ






**– జిల్లా అదనపు ఎస్పీ ,యు.రవీందర్ రెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**

జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యలయంలో బుధవారం జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డ్యూటీ మీట్ లో నేర పరిశోధన, నేర స్థల పరిశోధన, విఐపి మూమెంట్, యాంటీ సబటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్ యొక్క పనితనం, ఫింగర్ ప్రింట్ పై పరిశోధన, బాంబు డిస్పోజల్ టీం యొక్క విధులు, కంప్యూటర్ పై నైపుణ్యం, నేరా స్థలం నందు ఫోటోగ్రఫీ, అవాంఛనీయ సంఘటనలు సంభవించినప్పుడు వీడియోగ్రఫీ చేయు విధానం లాంటి అంశాలలో రాత పరీక్ష తో పాటు మౌఖిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి కి పంపించడం జరుగుతుంది. కొన్ని అంశాలు ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి వారికి, మరికొన్ని అంశాలు ఏఎస్ఐ నుండి కానిస్టేబుల్ వరకు పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది యొక్క పనితనాన్ని మెరుగుపరిచేందుకు, పెంపొందించేందుకు జిల్లా స్థాయి, జోనల్ స్థాయి ,రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలాంటి డ్యూటీ మీట్ లలో పాల్గొన్నప్పుడు తమకు ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజంలో నేరగాళ్లు ఉపయోగిస్తున్న నూతన పద్ధతులను తెలుసుకోవచ్చని, నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవచ్చని, ట్రెనింగ్ నందు వాస్తవానికి ఉన్న భేదాలను గమనించవచ్చని, నేరం జరుగు పద్ధతులను పరిశోధించే పద్ధతులను వివరంగా అర్థం చేసుకొని తమ విధులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఉన్నతాధికారులు, అనుభవం ఉన్న అధికారుల ద్వారా నివృత్తి అవుతాయని తెలిపారు. కొన్ని మౌకిక పరీక్షలకు డాక్టర్ నిఖిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా డిసిఆర్బి డిఎస్పి జానయ్య ,ఏఆర్ డిఎస్పి వీరేష్ , డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆంజనేయులు,డాక్టర్ నిఖిల్ ,జిల్లాలోని ఇన్స్పెక్టర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు,ఎస్ఐ ,ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహాలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



**బొంరాస్పేట్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:**

బొంరాస్ పెట్ మండల పరిధిలోని బొట్లవాణి తండా గ్రామ పంచాయతీ పరిధిలో దేవుల నాయక్ తండాలో బుధవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మహా లక్ష్మి పథకంలో భాగంగా 500 లకే గ్యాస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సబ్సిడీ పత్రాలను వైస్ ఎంపీపీ దేశ్య నాయక్, మాజీ సర్పంచ్ మెగ్య నాయక్ గ్రామ పెద్దల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవులా నాయక్ తండా గ్రామ పెద్దలు గోపాల్ వద్యా బొట్లవాణి తండ పెద్దలు పిన్య నాయక్, కాలు నాయక్,శంకర్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలి

**-బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆయిలేని మల్లికార్జున్ రెడ్డి**

**-బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ వ్యవసాయ యార్డ్ పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ను బిఆర్ఎస్ పార్టీ పక్షాన నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆయిలేని మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 42 వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలక వర్గాన్ని ఏర్పాటు జరిగింది కాని నేటి వరకు హుస్నాబాద్ పాలక వర్గ ఏర్పాటు జరుగలేదని మంత్రి నియోజకవర్గం లోనే పాలక వర్గాన్ని ప్రభుత్వం ప్రకటించలేదని అన్నారు. మార్కెట్ యార్డ్ పాలక వర్గం లేకపోవడంతో యార్డ్ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. రైతుల కష్టాలు పట్టించుకునే పరిస్థితిలో లేకుండా పోతుందన్నారు. రైతులు పండించిన పంటకు సరియినా గిట్టుబాటు ధర రాకుండా దాళారులు దోసుకుంటున్నారని తెలిపారు.



పట్టణంలో విచ్చల విడిగా కొంత మంది వ్యాపారులు బహిరంగ కొనుగోలు జరుపుతూ రైతులను నిలువున నట్టేట ముంచుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అదుకుంటామని గొప్పలు చెప్పు కోవడం తప్ప రైతులకు చేసింది ఏమి లేదన్నారు. రైతులకు రుణమాఫీ నామమాత్రంగా చేసి చేతులు దులుపుకున్నారని రైతు భరోసా, రైతు బీమా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు.

# స్వచ్ఛత పాటించి పట్టణ ప్రజలు సహకరించాలి

**-పట్టణ కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని 2వ వార్డులో బుధవారం కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందివ్వాలని పట్టణ స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఇంటిలో మిగిలిన మిగిలిన భోజనం, కట్ చేసిన కూరగాయలు, ఇతర ఏ పదార్థాలైనా డ్రైనేజీలో వేయరాదని మున్సిపల్ వాహనం కు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ రవి, వార్డ్ ఆఫీసర్ శంకర్, ఆర్పి శ్రీలత, ఆశ కార్యకర్త జాల వాణి, అంగన్వాడి టీచర్ జాల సరిత, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు చెత్త వేరుచేయు విధానంపై అవగాహన

**-మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి చెత్త విభజనపై అవగాహన కల్పించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని 15వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ పురపాలక సంఘం నుండి వార్డు ప్రజలకు 2 డస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. బ్లూ కలర్ డస్ట్ బిన్ లో పొడి చెత్తను, గ్రీన్ కలర్ డస్ట్ బిన్ లో తడి చెత్తను వేయాలని అవగాహన కల్పించారు. పొడి చెత్తను రీసైక్లింగ్ పంపిస్తామని, తడి చెత్తతో ఎరువును తయారుచేసి మొక్కలకు వాడుకోవచ్చని అన్నారు.



సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని కూరగాయల మార్కెట్ కు వెళ్లేటప్పుడు జ్యూట్ బ్యాగులను తీసుకువెళ్లాలని తెలిపారు. పట్టణంలోని 20 వార్డులలో కౌన్సిలర్ ల ఆధ్వర్యంలో చెత్త విభజనపై ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత, వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్, మెప్మా రిసోర్స్ పర్సన్స్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేత



**చేర్యాల ప్రజాజ్యోతి:**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చవద్దని జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు అయిత రత్నాకర్, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్ రావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర ఆర్య వైశ్య మహా సభ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ సంఘసభ్యులు కూడా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పిలుపుమేరకు సిద్దిపేటజిల్లా కలెక్టర్ ఆఫీస్ కి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో,జిల్లా కార్యదర్శి తడక లింగమూర్తి,చేర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు మంచాల ఆంజనేయులు,కార్యదర్శి ఉప్పల నాగరాజు, కోశాధికారి తేరాల శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్, కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, గందే నరసయ్య, పిన్న మొగిలి, వీర మల్లయ్య ,మంచాల నారాయణ తదితరులు పాల్గొన్నారు .

# ఫలితాలు ప్రకటించి టీచర్ల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

**- ఏఐవైఎఫ్**




**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం డీఎస్సీ ఫలితాలను వెంటనే ప్రకటించి టీచర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 12న పాఠశాలలు తెరిచారని, ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 11062 టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం జూలై 18 నుంచి ఆగస్టు ఐదు వరకు పరీక్షలు నిర్వహించారని ఫలితాలను మాత్రం ప్రకటించలేదన్నారు. సెప్టెంబర్ లో ఫలితాలు ప్రకటిస్తామని నోటిఫికేషన్లో పేర్కొన్నారని సెప్టెంబర్ నెల ముగియ వచ్చినా, ఫలితాలు విడుదల చేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. నిరుద్యోగులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు. ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున డీఎస్సీని కొద్ది రోజులు వాయిదా వేయాలని అభ్యర్థులు వేడుకున్నా స్పందించని సర్కారు, ఇప్పుడు ఫలితాలను ఎందుకు ఆలస్యం చేస్తుందని ప్రశ్నించారు. ఫలితాలను ప్రకటించి ఉద్యోగాల భర్తీ చేసి నిరుద్యోగుల కలలు నెరవేర్చడంతో పాటు, పాఠశాలల్లో టీచర్లు లేక పిల్లలు పడుతున్న ఇబ్బందులను తీర్చాలన్నారు. ప్రభుత్వం ఫలితాలను వెంటనే ప్రకటించకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జ్ జే రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు విష్ణు, చందు పాల్గొన్నారు.

# సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి







**-జిల్లాలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి**

**-త్వరలోనే కొత్త రేషన్ కార్డులని అందిస్తాం**

**-మంత్రి కొండా సురేఖ**

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:**

సిద్దిపేట జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జనగామ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి మున్సిపల్ చైర్మన్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఈ ఖరీఫ్ నుంచి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించింది అన్నారు.అర్హులందరికీ 500 రూపాయల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ అందేలా పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అధికారులు వివిధ పథకాలపై ఇంప్లిమెంటేషన్ నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళాశక్తి కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా 14 రకాల యూనిట్ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందేలా అమలు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు లేనందున ప్రత్యేక అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఆస్పత్రుల్లో డయాలసిస్ బెడ్స్ ను అవసరమైనంత మేరగా పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని అన్నారు. సెట్విన్ ద్వారా యువతకు మహిళలకు అధికంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని అన్నారు.త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రయోజనాలను చేకూర్చే ఫ్యామిలీ కార్డులను లబ్ధిదారులకు అందించనుందని తెలిపారు. ఆరుగ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం శిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ స్థాయిలో సాధ్యమయ్యే పనులను వెంటనే జిల్లాల్లో చేపట్టి పూర్తి చేయాలని, జిల్లా స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ప్రజలను ఇబ్బందులను తొలగించాలని, జిల్లాలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను క్వాలిటీతో నిర్మించాలని, ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి పని చేయాలని కోరారు.రైతు రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలను సవరించాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పలు సమస్యలు లేవనెత్తారు.జిల్లాలో అభివృద్ధిపై సమీక్ష



సమావేశం కొన్ని నెలలుగా జరగడం లేదన్నారు.పూర్తిస్థాయి జిల్లా వ్యవసాయ అధికారిని నియమించాలని అన్నారు.పీఎం కిసాన్ ప్రారంభించినప్పుడు జిల్లాలో 1.77 లక్షల మంది రైతులు లబ్ధిదారులుగా ఉంటే ఇప్పుడు 95 వేలకు తగ్గింది అన్నారు.రుణమాఫీ విషయంలో 31 గైడ్ లైన్స్ విధించడం వల్ల క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అని అన్నారు అన్నపూర్ణ రిజర్వాయర్ లో సిద్దిపేట జిల్లా నిర్వాసితులకు అవకాశం కల్పించాలి. అన్నారు దేశంలోనే స్టీల్ బ్యాంక్ ఆదర్శంగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం స్టీల్ బ్యాంక్ ఆదర్శంగా తీసుకొని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. స్టీల్ బ్యాంకులను మూసివేయకుండా ప్రోత్సహించే విధంగా చూడాలని కోరరు.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న భోజన బిల్లులను విడుదల చేయాలి అన్నారు.గ్రామ అవసరాల కోసం పంచాయతి సెక్రటరీలు తమ సొంత జీతం నుంచి లక్ష నుంచి 1,50,000 వరకు ఖర్చు చేశారు. అని ప్రభుత్వం పంచాయతీ సెక్రెటరీలకు పెండింగ్ నిధులు విడుదల చేయాలి. అన్నారు మోడల్ స్కూల్స్ కాంట్రాక్టు ఉపాధ్యాయుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి అన్నారు. దొడ్డు రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దొడ్డు రకం వడ్లకు కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలన్నారు. విద్య వైద్యం పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో డెంటల్ విభాగం లో అవసరమైన పరికరాలు వెంటనే సమకూర్చాలని కోరారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా చేర్యాలకు సివిల్ జడ్జ్ కోర్టు మంజూరు అయిందని సిబ్బందిని కేటాయించాలని కోరారు. చేర్యాల పట్టణ కేంద్రం నుండి శభాష్ గూడెం గ్రామానికి డబుల్ రోడ్డు నిర్మించాలన్నారు. కడవెరుగు బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరైన కాంట్రాక్టు ఇంకా పనులు ప్రారంభించలేదన్నారు. వెంటనే పనులు ప్రారంభించారు చర్యలు తీసుకోవాలని కోరారు. చేర్యాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తగిన సిబ్బందిని కేటాయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు కనీసం మందులు కూడా అందుబాటులో ఉండడం లేదన్నారు .

# 29 న సిద్దిపేట లో మరసం వార్షికోత్సవ సభ ను ఘనంగా నిర్వహిస్తాం

**-సన్నాహక సమావేశం లో మరసం ప్రతినిధుల పిలుపు**

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :**

ఈ నెల 29 న సిద్దిపేట లో జరిగే మంజీరా రచయితల సంఘం 38 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని మరసం ప్రతినిధులు తీర్మానించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన వార్షికోత్సవ సన్నాహక సభ లో మరసం వ్యవస్థాపకులు, ప్రాఖ్యాత కవి డాక్టర్ నందిని సిధారెడ్డి, ప్రముఖ గాయకుడు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మరసం అధ్యక్షులు కె.రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, మరసం ప్రతినిధులు నందిని భగవాన్ రెడ్డి, పప్పుల రాజి రెడ్డి,అలాజ్ పూర్ కిషన్, అలాజ్ పూర్ శ్రీనివాస్, పొన్నాల బాలయ్య, తోట అశోక్, బద్ది రాజు, తైదల అంజయ్య, వెంకట సత్యకుమార్,గంభీర్ రావ్ పేట యాదగిరి, పిట్టల మధు, లింగం,సుధాకర్, తదితరులు పాల్గొని మాట్లాడారు.. మరసం వార్షికోత్సవ సభా ప్రాంగనానికి గద్దర్ ప్రాంగణం గా, వేదికకు దేవీప్రియ వేదికగా, జాన్ వెస్లీ నామకరణం చేస్తున్నట్టు చెప్పారు.. ఇటీవల మరణించిన మరసం సభ్యుడు జాన్ వెస్లీ స్మరణ లో జరుగుతుందని తెలిపారు. సభలో ముఖ్య అతిధి గా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ప్రారంభోపన్యాసకునిగా ఆంధ్ర జ్యోతి సంపాదకులు, ప్రముఖ సాహితీ వేత్త కె. శ్రీనివాస్, ప్రాఖ్యాత కవి, కె. శివారెడ్డి, మాజీఎమ్మెల్యే రసమయి బాలకిషన్, దేవీ ప్రసాద్, విరాహత్ అలీ, నాళేశ్వరం శంకరం, వి. శంకర్, గ్యాదరి పరమేశ్వర్, జి. తిరుపతి రెడ్డి, జి. తిరుపతి రెడ్డి, తదితరులు హాజరవుతున్నట్టు తెలిపారు.రెండో సభలో ఆరుద్ర, బిరుదు రాజు రామరాజు, దాశరథి ల శత జయంతి స్ఫూర్తి లో జరిగే రెండో



సభలో ఆరుద్ర సాహిత్యం పై డాక్టర్ నందిని సిధారెడ్డి, బిరుదు రాజు రామరాజు సాహిత్యం పరిశోధనలు అంశం పై ప్రొఫెసర్ కాశీం, దాశరథి సాహిత్య చైతన్యం అనే అంశం పై దేశపతి శ్రీనివాస్ తదితరులు ప్రసింగిస్తారని తెలిపారు.సభలో మరసం కవుల సంకలనం “జోట పాటలు “ దేశపతి శ్రీనివాస్ పాటల సంకలనం ‘జయ జయోస్తు తెలంగాణ “సిద్దెంకి యాదగిరి సంపుటి మూడు గుడిసేల పల్లె, పిట్టల మధు కవితా సంకలనం “మధు గాయాలు “ పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు.. అనంతరం సాయంత్రం 5 గంటలకు సుమారు 50 మంది కవులతో కవిసమ్మేళనం జరుగుతుందని చెప్పారు సభలో షేక్ బాబా, జహంగీర్, అక్కారం సత్తయ్య ల సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయాని తెలిపారు. విపంచి ఆడిటోరియం లో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం అవుతుందని తెలిపారు.

# సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి




**-జిల్లాలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి**

**-తొందరలోనే కొత్త రేషన్ కార్డులని అందిస్తాం**

**-మంత్రి కొండా సురేఖ**

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:**

సిద్దిపేట జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జనగామ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి మున్సిపల్ చైర్మన్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఈ ఖరీఫ్ నుంచి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించింది అన్నారు.అర్హులందరికీ 500 రూపాయల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ అందేలా పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అధికారులు వివిధ పథకాలపై ఇంప్లిమెంటేషన్ నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మహిళాశక్తి కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా 14 రకాల యూనిట్ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందేలా అమలు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు లేనందున ప్రత్యేక అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఆస్పత్రుల్లో డయాలసిస్ బెడ్స్ ను అవసరమైనంత మేరగా పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని అన్నారు. సెట్విన్ ద్వారా



యువతకు మహిళలకు అధికంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని అన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రయోజనాలను చేకూర్చే ఫ్యామిలీ కార్డులను లబ్ధిదారులకు అందించనుందని తెలిపారు. ఆరుగ్యారెంటీలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం శిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ స్థాయిలో సాధ్యమయ్యే పనులను వెంటనే జిల్లాల్లో చేపట్టి పూర్తి చేయాలని, జిల్లా స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ప్రజలను ఇబ్బందులను తొలగించాలని, జిల్లాలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను క్వాలిటీతో నిర్మించాలని, ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి పని చేయాలని కోరారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**(ప్రజా జ్యోతి )వంగూరు సెప్టెంబర్ 25**

వంగూరు మండల కేంద్రంలో స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తేదీ 25- 9 -2024 నాడు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు భాషా రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా సభ్యత్వం కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీ ముందు వరుసలో ఉందని ప్రజలు రాష్ట్రంలో స్వచ్ఛందంగా ఆన్లైన్లో బిజెపి సభ్యత్వాలు నమోదు చేసుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కూడా ప్రతి బూతు స్థాయిలో వెళ్లి బిజెపి పార్టీ ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభ్యత్వాలు అత్యధికంగా నమోదు అయ్యే విధంగా కృషి చేయాలని అచ్చంపేట నియోజకవర్గంలో వంగూరు మండలం అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసి ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేయాలని అలాగే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు అత్యధికంగా ఎన్నికయ్యే విధంగా కష్టపడాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగిశెట్టి నాగరాజు, జిల్లా కార్యదర్శులు సైదులు,శ్రీను నాయక్ మండల అధ్యక్షులు ఖానాపూర్ భాస్కర్ మండల ప్రధాన కార్యదర్శిలు సైదులు, జగన్మోహన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సైదులు, నవీన్ రెడ్డి, వెంకటస్వామి, పరమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# బోర్డు ప్రమోటర్‌కు కన్వర్టబుల్ వారెంట్ల జారీ

**- ఆమోదించిన సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్**

**ఖైరతాబాద్, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి) :**

భారతదేశపు అతిపెద్ద ఈవీ ఛార్జర్ తయారీదారు అయిన సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీ 23సెప్టెంబర్ 2024న జరిగిన తన బోర్డు సమావేశంలో రూ.58,50,000 కన్వర్టిబుల్‌ను జారీ చేయడానికి ఆమోదించినట్లు ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.167.40 చొప్పున ఒక్కో షేరు కంపెనీ ప్రమోటర్ అయిన సారిక భాటియాకు రూ.97.93 కోట్లు జారీ చేసిందని పేర్కొన్నారు. కంపెనీ బెంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ నుండి 11డిసి ఫాస్ట్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌లను నిర్మించడానికి గణనీయమైన ఒప్పందాన్ని పొందిందని తెలిపారు. ఈ ఒప్పందంలో కర్నాటక అంతటా 11 ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టిఓ) ప్రాంగణంలో సర్వోటెక్ పబ్లిక్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) ఛార్జింగ్ స్టేషన్‌లను ఇన్‌స్టాల్ చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ అవస్థాపనను గణనీయంగా పెంచుతుంది, కర్నాటకలోని వివిధ ప్రాంతాలలో ఈవీ యజమానులు తమ వాహనాలను ఛార్జ్ చేయడానికి మరింత సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కాంట్రాక్ట్‌లో సర్వోటెక్ సరఫరా చేయడం, ప్రారంభించడం ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ల నిర్మాణం ఉంటుందని తెలిపారు

# సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తాం..

**– రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



వనపర్తి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రం లోని సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర నీటి పారుదల శాఖ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎమ్మెల్యే లు మధు సుధన్ రెడ్డి,తూడి మేఘా రెడ్డి,నీటి పారుదల శాఖ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వనపర్తి జిల్లా కొత్త కోట మండలం, కానాయపల్లి గ్రామంలోని శంకర సముద్రం రిజర్వాయర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, రెవెన్యూ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా లోని పురోగతిలో ఉన్న,పెండింగ్ లో ఉన్న పాలమూరు రంగారెడ్డి,రాజీవ్ గాంధీ భీమా,మహాత్మా గాంధీ, జవహర్ నెట్టంపాడు, కోయల్ సాగర్, గట్టు వంటి నూతన సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. రాజీవ్ భీమా సాగునీటి ఎత్తిపోతల పథకం లోని శంకర సముద్రం అర్ అండ్ అర్ సమస్యలను పరిష్కరిస్తామనీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ శాఖ అధికారులు పునరావాస కేంద్రాల ఏర్పాటు, సాగునీటి కాలువల నిర్మాణానికి అయ్యే వ్యయం, ఎంత ఆయకట్టుకు ఎంత నీరు అందించగలం పూర్తి నివేదికలను సమర్పించాలని మంత్రి ఆదేశించారు. నివేదికలు అందిన వెనువెంటనే నిధులను మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు మధు సుధన్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు, సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్ సి (జనరల్)అనీల్ కుమార్, ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి,ఈఈ కేశవ్ రావు,మధుసూదన్ రెడ్డి,డీ ఈ ఎల్ల స్వామీ, ఏ.ఈ అఖిల్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన నిర్వహణపై సుస్థిరత సదస్సు రెండో ఎడిషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :
ప్రముఖ ఫ్లెక్సిబుల్ వర్క్ స్పేస్ ప్రొవైడర్లలో ఒకటైన వుయ్ వర్క్ ఇండియా తన సుస్థిరత సదస్సు రెండో ఎడిషన్ ను హైదరాబాద్ లోని క్రిషే ఎమరాల్డ్ లో నిర్వహించినట్లు వుయ్‌వర్క్ ఇండియా సీఈఓ కరణ్ విర్వానీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రారంభ ఎడిషన్ విజయవంతమైన తరువాత, ఈ సం. ఇంధన నిర్వహణలో సహకారం, సృజనాత్మక పరిష్కారాలపై ఈ శిఖరాగ్ర సమావేశం నొక్కి చెప్పిందన్నారు. ఇది భారత దేశాన్ని సుస్థిర భవిష్యత్తు వైపు నడిపిస్తుందన్నారు. కీలకమైన పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడానికి కట్టుబడి ఉన్న విధాన నిర్ణేతలు, కార్పొరేట్ సస్టెయినబిలిటీ లీడర్లు, స్వచ్ఛంద సంస్థలకు వుయ్‌వర్క్ ఇండియా వారి సుస్థిరత సదస్సు కీలక వేదికగా అవతరించిందన్నారు.

# మోడీ సారథ్యంలో దేశం పురోగమిస్తుంది

**– భాజపా క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్, మాజీఎమ్మెల్యే ఎం ధర్మారావు**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):
కరోనా మహమ్మారి కారణంగా దేశంలో 184 రోజులు రైల్వేలు పని చేయకపోయినా అటెండర్ నుంచి ఆఫీసర్ వరకు 1వ తేదీన జీతాలు ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీదని భాజపా క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్, మాజీఎమ్మెల్యే ఎం ధర్మారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బుధవారం జిల్లా అధ్యక్షులు డి నారాయణ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులుగా వచ్చిన క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్, మాజీఎమ్మెల్యే ఎం. ధర్మారావు మాట్లాడుతూ.. దేశంలోని పేద వర్గాల సంపూర్ణ మద్దతుతో మోడీ మూడవసారి ప్రధాని అయ్యారని స్వాతంత్రానంతరం దేశాన్ని అధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒకే కుటుంబం ఒకే పరిపాలన పేరుతో మేము తప్పితే ఎవరూ లేరని విధానంతో 16 రాష్ట్రాల్లో కుటుంబ ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయని రాష్ట్రాలు దివాళా పాలైన పట్టని విధంగా కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ పునాదివేసిందని విమర్శించారు. దేశంలో బిజెపి 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని మూడేళ్లకు ఒకసారి జరిగే సభ్యత్వాలలో 2016లో బిజెపి 11 కోట్లు, 2019లో 17 కోట్లతో పార్లమెంటుకు 21 కోట్ల ఓట్లను, కరోనా కారణంగా మూడేళ్ల సభ్యత్వాలను పొడగించగా 2024 పార్లమెంటు ఎన్నికల్లో 27 కోట్ల 57 లక్షల ఓట్లతో 245 ఎంపీ స్థానాలు, తెలంగాణలో 17 లక్షల సభ్యత్వాలతో గత డిసెంబర్ శాసనసభ ఎన్నికల్లో 14%, 27 లక్షల ఓట్లు, పార్లమెంటు ఎన్నికల్లో 77 లక్షల ఓట్లు ఎనిమిది మంది ఎంపీలను గెలిపించడం జరిగిందని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి కారణంగా దేశంలో 184 రోజులు రైల్వేలు పని చేయకపోయినా అటెండర్ నుంచి ఆఫీసర్ వరకు 1 వ తేదీన జీతాలు ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీదని, అగ్రరాజ్యం అమెరికాలో కూడా నేటికీ ఆర్థిక సంక్షోభం ఉందని, 2013 నాటికి 11 స్థానాల్లో ఉన్న భారత్ నేడు 5వ ఆర్థిక శక్తిగా ఎదిగిందని, 28 కోట్ల మంది(బిపిఎల్) కుటుంబాలు పేదరికం నుంచి(ఎపిఎల్) బయటకు వచ్చారని ప్రపంచ బ్యాంకు, ఐ ఎం ఎఫ్, నీతి ఆయోగ్, బ్రిటిష్ స్టడీ ఎకనామిక్ ఎఫైర్స్ ధ్రువీకరించిందన, 2029 దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టి కావాలని చేతివృత్తులు వ్యాపారం ఉద్యోగ కల్పన ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుంటే మూడో ఆర్థిక స్థానానికి చేరుకుంటామని 2016లో మోడీ ఇచ్చిన పిలుపుతో దేశంలో 52 కోట్ల మంది ప్రజలు మొదటిసారిగా బ్యాంకు మెట్లకి బ్యాంకు ఖాతా పొందడం జరిగిందని తెలిపారు. మోడీ రాకముందు దేశంలో 14 కోట్ల గ్యాస్ వినియోగదారులు ఉంటే నేటికీ 36 కోట్లు గ్యాస్ వినియోగదారులు ఉన్నారని దేశాభివృద్ధికై ధృడమైన సంకల్పం పటిష్ట నిర్ణయాలతో మోడీ సారథ్యంలో దేశం పురోగమిస్తుందని తెలంగాణలో కూడా గత శాసనసభ పార్లమెంటు ఎన్నికల ఫలితాల సంకల్పంతో రాబోయే 2029 ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టే దిశగా సంక్షేమ పథకాల ప్రచారం తద్వారా సభ్యత్వ నమోదు పార్టీ విస్తరణపై దృష్టి పెడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ సభ్యత్వ నమోదు మాజీ పార్లమెంటు సభ్యులు పి రాములు జిల్లా ఇన్చార్జి వేముల నరేంద్రరావు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ కే మాధవరెడ్డి ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ బి కుమారస్వామి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ప్రధాన కార్యదర్శులు సూగూరు రాములు రాయన్న సాగర్ నవీన్ చారి యువమోర్చా నాయకులు గజరాజుల తిరుమలేష్ విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషితో విద్యార్థుల సంపూర్ణ వికాసం






**–అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామచంద్ర చారి**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):
ఉపాధ్యాయుల సంపూర్ణమైన కృషితో విధి నిర్వహణ చేస్తే పనిచేస్తే విద్యార్థుల సంపూర్ణ వికాసం సాధ్యపడుతుందని దీనివల్ల ఉత్తమ సమాజ నిర్మాణం కూడా జరుగుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామచంద్ర చారి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ ఆ నియోజకవర్గంలోని ఊట్కూరు మండలం చిన్నపొర్ల ఉన్నత పాఠశాల నుండి బదిలీపైన వెళ్లిన ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనకు ఎన్ని కష్టాలు ఉన్న నియమాలను తప్పకుండా పాటిస్తూ విధి నిర్వహణ చేయాలని ఇది విద్యార్థులపై ఎంతో ప్రభావం చూపుతోందని అన్నారు. 11 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఉపాధ్యాయుల సేవలను వారు కొనియాడారు. మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి రిటైర్డ్ జిహెచ్ఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని దాన్ని సార్థకం చేసే దిశగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కృషి చేశారని వారి సేవలు ఈ గ్రామం మరిచిపోదని అన్నారు. జిల్లా రాష్ట్రస్థాయిలో చిన్నపరుల విద్యార్థులు అనేక పోటీలలో బహుమతులు సాధించిన ఘనత ఉపాధ్యాయుల కృషి వల్లనే జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నరసింహ, రాయల్ హన్నా, కృష్ణమ్మ, భాస్కర్, శ్రీధర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, రిటైర్డ్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భీమమ్మ ,లలిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్యనారాయణ, జగన్నాథరావు, శేషప్ప నరేందర్, రాజు, తిరుపతి నాయక్, రాజశేఖర్, సవంత, జ్యోతి, చంద్ర ప్రకాష్ రేవతి, అంబదాస్, సోహెల్ లతో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మనల్ని మనము కాపాడుకోవాలంటే ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్స్ ను గుర్తుంచుకోండి

–లైఫ్ చేంజ్ ఫౌండేషన్ టీమ్

గద్వాల్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 25

:బుధవారం రోజున గద్వాల్ జిల్లా కేంద్రంలోని మోమిన్ మహాల కాలని ప్రభుత్వ పాఠశాలలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరుషరాముడు మాట్లాడుతూ.. చిన్నారులకు ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్స్ 1098 అనే టోల్ ఫ్రీ నెంబర్ ఆపదలో ఉన్న చిన్నారుల కోసం అనగా బిక్షాటన చేసేవారు బడి బయట ఉన్న పిల్లలు బాలకార్మికులు బాల్యవివాహాలు చేస్తున్న పిల్లలను హింసిస్తున్న 1098 కీ కాల్ చేసి చెప్పండి,అదే విధంగా ప్రస్తుతం మహిళలపైన లైంగికంగా ఎక్కువగా జరుగుతున్నాయి ఎక్కడైనా మానసికంగా శారీరకంగా వేధించిన అలాగే గొడవలు తగాదాలు జరిగిన మీ మీద దాడి చేయడానికి వొచ్చిన వెంటనే 100 పొలిస్సు సిబంధికి ధైర్యంగా కాల్ చేసి చెప్పండి పోలీసు సిబంది మన కొరకే పని చేస్తున్నారు అదే విధంగా 108 అంబులెన్స్ కొరకు పని చేస్తుంది ఏకడైన ఆక్సిడెంట్ అయినపుడు ఈ నెంబర్ కు సంప్రదించాలి 181 మహిళల రక్షణ కొరకు పని చేస్తుంది టోల్ ఫ్రీ నెంబర్స్ కీ కాల్



చేసిన తర్వాత మీ డీటైల్స్ జరిగిన సంఘటన క్లుప్తంగా చెప్పాలి,మీరు కాల్ చేసినట్టు ఎవరికి కూడ చేపరు వాటిని గోప్యంగా ఉంచుతారు అనీ తెలియజేశారు.ఆ తర్వత సంస్థ సభ్యులు భోజనాలను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం,ఇలియాస్ ఆశన లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరుషరాముడు ప్రవీణ్ టీచర్స్ మరియు చినారులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరో నెల రోజులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

**– మల్టిపర్పస్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత బుక్ లెట్ ఇవ్వండి**

**– 30 సం దాటిన ప్రతి ఒక్కరికీ దయాబెటిస్ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పకడ్బందీగా ప్రణాళికలు**

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):

రానున్న వారం పది రోజులు మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని అందువల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల పాటు జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు ప్రబలకుండా ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సైతం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ప్రాంతంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అందరూ మల్టీపర్పస్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన వ్యక్తిగత ఆరోగ్య కార్డులు సిద్ధం చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా వనపర్తి జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన



ప్రతి ఒక్కరికి దయాబెటిస్ వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముందుగా అవసరమైన గ్లూకో మీటర్లు స్ట్రిప్ లు కొనుగోలు చేయడం అదేవిధంగా ఆశా వర్కర్లకు దయాబెటిస్ పరీక్షలు నిర్వహించడంపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ రెండవ తేదీ నుండి జిల్లాలో మూడు గ్రామాలలో పైలట్ ప్రాజెక్టుగా దయాబెటిస్ పరీక్షలు ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రెండు సంవత్సరాల్లో జిల్లాలోని 30 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. ఇందుకోసం ఒక కంప్యూటర్ ప్రోగ్రామింగ్ రూపొందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సునందిని, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా లో కానిస్టేబుల్ మిస్సింగ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):

వనపర్తి జిల్లాలో ఓ కానిస్టేబుల్ రామకృష్ణ పిసి నంబర్ 2234 మిస్సింగ్ కలకలం రేపింది. పానగల్ పీఎస్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ గత రాత్రి నుంచి కనిపించకుండా పోయాడు. పానగల్ పిఎస్ నుండి ఎస్కార్ట్ పిసిగా చివరిసారిగా విధులను నిర్వహించాడు. ఆ తర్వాత రామకృష్ణ జాడ లేకుండా పోవడంతో అతని భార్య మంజు ఫిర్యాదు చేసింది. ఆర్థిక ఇబ్బందులతో విధులకు చేయలేకపోతున్నానని ఒక మెసేజ్ తన భార్య మంజులకు పెట్టి ఇంటి నుండి వెళ్లిపోయినాడు. రామకృష్ణ ఎక్కడికి వెళ్లాడన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబసభ్యులు కూడా ఆందోళన చెందుతుండడంతో.. అతని ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మంజుల ఫిర్యాదు పై ఎఫ్ ఐ ఆర్ మ్యాన్ మిస్సింగ్ నమోదు చేసి రామకృష్ణ ఆచూకీ కొరకు పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి వెతకడానికి ప్రయత్నం చేస్తున్నారని జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ తెలిపారు.




# వైద్య రంగంలో ఫార్మసిస్ట్ పాత్ర ఎంతో కీలకం

–జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి





నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 25 సెప్టెంబర్:

వైద్యరంగంలో ఫార్మసిస్ట్ పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా వైద్యాధికారి డాక్టర్. స్వరాజ్యలక్ష్మి అన్నారు.బుధవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టులో దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టు కీలక వ్యక్తులని వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని మందుల తయారీ నుండి వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట వ్యాధిగ్రస్తులకు మంచి మందులు వినియోగం పట్ల తగు సూచనలు సలహాలు ఇవ్వడం వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడంలో ఫార్మసిస్ట్ పాత్ర ఎనలేనిదని అన్నారు.అనంతరం ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఫార్మసిస్టులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపవైద్యాధికారి డాక్టర్ వెంకట దాస్,డాక్టర్ కె.వి.రవికుమార్ నాయక్,డాక్టర్ ఏ. శ్రీనివాసులు,డాక్టర్ లక్ష్మణ్,డాక్టర్ కృష్ణమోహన్, మలి పెద్ది సురేష్ కుమార్,శ్రీనివాసులు,వెంకటేష్, బాలరాజ్,కుమార్,సంతోష్ కుమార్,సురేష్ కుమార్,జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మసిస్టులు హాజరయ్యారు.

# విద్యార్థులకు రెండవ విడత డ్రస్సులు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్25:

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్దిన్నే గ్రామములో ప్రాథమిక పాఠశాలలో,47 మంది విద్యార్థులకు.బుధవారంరోజున రెండవ విడతడ్రస్సులను.పంపిణి చేసిన ఉపాధ్యాయులు.ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మెను భర్త గోపాల్,స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్ర రెడ్డి. ఉపాధ్యాయుడు గోపి. పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరి

**-ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎం.సంగీత**



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-25 సెప్టెంబర్ :**
నిత్యం ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.ఆలోచన అన్నారు.బుధవారం బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామ రైతు వేదికలో మాత శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ అవగాహన కార్యక్రమంలో నాగర్కర్నూల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎం. సంగీత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన గర్భవతులకు బాలింతలకు తప్పనిసరిగా పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని గర్భస్థ సమయంలో పౌష్టికాహార విశిష్టత,బాలింత సమయంలో తల్లిపాల విశిష్టత, చిన్నారుల అభివృద్ధికి పౌష్టికాహార విశిష్టతను తప్పనిసరిగా సూచించాలన్నారు.అన్ని రకాల విటమిన్లు కలిగిన పౌష్టికాహారం,పచ్చని ఆకుకూరలు,పండ్లు,కూరగాయల,భుజించాలని అన్నారు.బిజినపల్లి మండల పరిధిలో పదవి విరమణ పొందిన గంగారాం,వట్టెం,అంగన్వాడి కార్యకర్తలు వరలక్ష్మి,ఇందిరమ్మ వట్టెం, మంగనూరు,ఖానాపూర్ ఆయాలు మాసమ్మ, నాగమ్మ,జాఫర్ బి లను పూలమాలలతో సన్మానించి పదవి విరమణ పొందిన వారికి ధృవపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఖతాలప్ప,సునీత,లక్ష్మి,పద్మా,రేణుక,శోభారాణి,కృష్ణవేణి,పద్మజ,వనజ,భారతి తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4నుండి 6వరకు రంగ్ రాత్రి వేడుకలు

**- దాండియా బతుకమ్మ నైట్స్ వేదికగా నార్సింగ్ ఓమ్ కన్వెన్షన్**
**- సందడి చేయనున్న సినీనటి శ్రీముఖి,సినీ ప్రముఖులు**




**జూబ్లీహిల్స్, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి) :**
ఆరం ఈవెంట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 6 వరకు నార్సింగ్ ఓమ్ కన్వెన్షన్ లో 'రంగ్ రాత్రి' పేరుతో హైదరాబాద్ లోనే అతిపెద్ద దాండియా నైట్స్ నిర్వహిస్తున్నటు ఈవెంట్ నిర్వహకులు ఆరమ్ సిఈఓ కవితా శెట్టి తెలిపారు. బుధవారం ఈవెంట్ కి సంబంధించిన బ్రోచర్ సినీ హీరో భరత్ వాజ్, డి జె పీయూష్ బజాజ్, కవితా శెట్టి, స్వప్న రెడ్డి, ప్రీతి వెంకట్ కలిసి ఈవెంట్ టీజర్ పోస్టర్ ను విడుదల చేసిన సందర్భంగా నిర్వహకులు కవితా శెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ లోనే అతిపెద్ద దండియా ఈవెంట్ మూడు రోజులు చేస్తున్నాము. ఈసారి మేము అక్టోబర్ 5న సినీ నటి శ్రీముఖీ కలిసి అతి పెద్ద బతుకమ్మ, లైవ్ మ్యూజిక్, లైవ్ డి జె, పంజాబీ డోల్, గేమ్ జోన్ గుజరాతి సింగెర్స్, లైవ్ ఢోల్, అంతేంటిక్ ఫుడ్ కౌంటర్స్, లైవ్ సింగెర్స్, విభిన్నరకాల థీమ్‌లతో ఈవెంట్ నిర్వహిస్తున్నము అయితే ఈ సారి మాత్రం రెట్టింపు హుషారుతో జరగనున్నాయని తెలిపారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు నీరు అందిస్తాం





**- శంకర సముద్రం పునరావాస సమస్యలు తీర్చి రిజర్వాయరు పెండింగ్ పనులు పూర్తి చేస్తాం**
**- రాష్ట్ర నీటి పారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**
ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకొని వారం రోజుల్లో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా వనపర్తి జిల్లా కలెక్టరు ను రాష్ట్ర నీటి పారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి అదేశించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, రాజీవ్ గాంధీ భీమా, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్ సాగర్, గట్టు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసి ఉమ్మడి జిల్లాకు సాగు నీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సంబంధిత శాసన సభ్యులతో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సందర్శించారు. అందులో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కానయపల్లి గ్రామంలో శంకర సముద్రం రిజర్వాయర్ ను పరిశీలించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనస భ్యులు జి . మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కొత్తకోట హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికి శంకర సముద్రం రిజర్వాయర్ ను చూపించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిజర్వాయర్ గురించి వివరిస్తూ శంకర సముద్రం రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని, కానీ చిన్న చిన్న సమస్యల వల్ల పూర్తి స్థాయిలో సాగు నీరు అందించలేక పోతున్నామని ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఇంటెక్ వెల్ లో బండను తొలగించి వెడల్పు చేస్తే ఎక్కువ నీటిని లిఫ్ట్ చేయవచ్చని తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ శంకర సముద్రం రిజర్వాయర్ లో కానాయపల్లి పునరావాస కేంద్రం సమస్య ప్రధానంగా ఉందని, వారు గొప్ప మనసుతో భూమి ఇచ్చి రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించారని తెలిపారు. 300 కుటుంబాలకు అన్ని వసతులతో పునరావాసం కల్పించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి వివరిస్తూ పునరావాస కేంద్రానికి 75 కోట్ల నిధులు అవసరం ఉన్నాయని అదేవిధంగా ఆనకట్టకు మరో 10 కోట్లు కేటాయిస్తే శంకర సముద్రం రిజర్వాయర్ పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వవచ్చని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర



సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా లోని పురోగతిలో ఉన్న, పెండింగ్ లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ భీమా సాగునీ టి ఎత్తిపోతల పథకం లోని శంకర సముద్రం పునరావాస సమస్యలను పరిష్కరిస్తామనీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి పునరావాస కేంద్ర ఏర్పాటుకు, సాగునీటి కాలువల నిర్మాణానికి ఎంత నిధులు ఖర్చు చేస్తే అదనంగా ఎంత ఆయకట్టు కు సాగునీరు అందించగలం అనేది పూర్తి నివేదికలను సిద్ధం చేసి వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి నీ ఆదేశించారు. నివేదికలు అందిన వెనువెంటనే నిధులను మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు, సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్ సి (జనరల్) అనీల్ కుమార్, ఎస్.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఈ కేశవ్ రావు, మధుసూదన్ రెడ్డి, డీ.ఈ ఎల్ల స్వామీ, ఏ.ఈ అఖిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రతిపాదికన ప్రాజెక్టులను పూర్తి చేస్తాం






-ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాం
-50 వేల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
-భూ నిర్వాసితులకు డబ్బులు పూర్తిస్థాయిలో అందజేస్తాం
-సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
-నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి ప్రతి ఎకరా గుంటకు సాగు, త్రాగు నీళ్ళు అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశం లో పాల్గొన్నమంత్రులు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, నాగర్ కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్, జిల్లా కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా ప్రజా ప్రతినిధులు, రాష్ట్రస్థాయిఉన్నతాధికారులు, మరియు జిల్లా అధికారులతో, సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ%ొ%..గతంలో వెనుకబడ్డ, వలసలకు జిల్లాగా పేరున్న పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టివిక్రమార్క నాయకత్వంలో సాగునీటి ప్రాజెక్ట్స్ ను పూర్తి చేయడానికి దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తుందని మంత్రులు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, రాజీవ్ గాంధీ భీమా, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్ సాగర్, గట్టు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసి ఉమ్మడి జిల్లాకు సాగు నీరు అందిస్తామని మంత్రి తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్లిచ్చి ప్రతీ జిల్లాను సస్యశ్యామలం చేసేలా కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా లోని పురోగతిలో ఉన్న, పెండింగ్ లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నార్లాపూర్(కొల్లాపూర్), ఏదుల(గోపాల్‌పేట), వ ట్టెం(బిజినేపల్లి), కరివెన(భూత్పూర్), ఉదండాపూర్(జడ్చర్ల), లక్ష్మీదేవిపల్లి(షాద్‌నగర్)లో జలాశయాలను పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి జిల్లాలకు సాగు, త్రాగు నీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి తెలిపారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ%ొ%.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాం. అన్ని సమస్యలను పరిష్కరించి ప్రాజెక్ట్ లను పూర్తి చేసి తీరుతాం, పాలమూరు జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఆయన ఆధ్వర్యంలో ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టు అన్నిటిని పూర్తి చేస్తామని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి తో పాటు ఇతర ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామని అందుకు కావలసిన ప్రణాళికలతో ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు పోతామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు . భూ సేకరణతో పాటు నిర్వాసితులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించి ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా మా ప్రభుత్వం కృషినిత్యంతో పని చేస్తుందని మంత్రి చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం, 50 వేల కోట్ల ఖర్చుతో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టు అన్ని చేస్తామని తెలిపారు. నార్లాపూర్ లోని హెడ్ రెగ్యులేటరీని సందర్శించిన మంత్రులు. పాలమూరులోని నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తాం. ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టు పూర్తి కావాల్సిన నిధులను విడుదల చేస్తా%శీ%. ఈరోజు ఉదయం నుండి పాలమూరు లోని వివిధ ప్రాజెక్టులను సందర్శించినట్లు, బీమా ప్రాజెక్టులో భాగంగా గట్టు ,శంకర సముద్రం రిజర్వాయర్లను పరిశీలించామని, నార్లాపూర్ లోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లోని అంజనగిరి రిజర్వాయర్ని పరిశీలించామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్క వారి సూచనలకు అనుగుణంగా పాలమూరులో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేయనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు ఎంత వీలైతే అంత పనులను చేపట్టి పూర్తి చేయించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ఈరోజు కూడా ప్రత్యేకంగా జిల్లా మంత్రి, ఎంపీ, మరి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, రాష్ట్ర ఫైనాన్స్, ఇరిగేషన్ శాఖల అధిపతులతో కలసి క్షేత్రస్థాయిలో విషయాన్ని అవగాహన చేసుకుని పనులు వేగవంతం చేసి, కొత్త పనులు మంజూరు ఇవ్వడానికి బయలుదేరామని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల పరిధిలో నిర్మాణ కొనసాగుతున్న ప్రాజెక్టుల పనుల అంశాలపై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు మంత్రి స్థానికులంగా స్పందించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గల ప్రాజెక్టులన్నిచిత్తశుద్ధితో వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ఇంజనీర్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేసిన ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే,ఐజేయు

-టీయూడబ్ల్యూజే, ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్






కల్వకుర్తి, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి ) :

జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయు అని రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటిఎఫ్ భవనంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన కల్వకుర్తి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశంలో పలువురు జర్నలిస్టులు తమ తమ సమస్యలను రాష్ట్ర కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా పత్రిక రంగంలో అనుభవం, జర్నలిస్టుల సమస్యలు తెలసిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి నియామకం కావడం జర్నలిస్టులకు శుభపరిణామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాల కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం కృషి చేసిందని తెలిపారు. సమాజంలో జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైందని కల్వకుర్తి పట్టణంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం భవనం కోసం జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి లక్ష రూపాయలు సహాయం ప్రకటించడం పట్ల ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 సంఘం నుంచి 20 మంది వివిధ పత్రికల రిపోర్టర్ లు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ సమక్షంలో టీయూడబ్ల్యూజే ఐజేయులో చేరారు. అనంతరం టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గా మధు గౌడ్ ఎన్నికై మొదటిసారి కల్వకుర్తి పాత్రికేయుల సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా కల్వకుర్తి పాత్రికేయులు శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కన్నయ్య, శ్యామ్‌సుందర్,సీనియర్‌నాయకులురామకృష్ణ,కృష్ణయ్య,సమద్,శ్రీధర్,రవి ,నగేష్,బాలయ్య,శేఖర్ ప్రసాద్,శేఖర్,జహీర్,బాలు,యూసఫ్,లతో పాటు కల్వకుర్తి డివిజన్ పరిధిలోని పలు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వట్టెం రిజర్వాయర్ ను త్వరగా పూర్తి చేయాలి

-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 25 సెప్టెంబర్

వట్టెం రిజర్వాయర్ ను త్వరత గతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ట్రాజెక్టుల పరిశీలనలో భాగంగా నార్లాపూర్,వట్టేమ్,రిజర్వాయర్ల%శీ%ను మంత్రుల బృందంతోకలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేకమంది రైతులు నియోజకవర్గంలో రిజర్వాయర్ పై ఆధారపడి వున్నారని వెంకటాద్రి రిజర్వాయర్ తో పాటు భక్త మార్కండేయ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి సాగునీరు అందించి రైతుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో మంత్రి కృష్ణారావు,ప్లానింగ్ కమిటీ ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి,ఎంపీ మల్లు రవి తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్లోబల్ మార్కెట్ లోకి వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్

- ప్రముఖ స్వీడిష్ కంపెనీతో ప్రధాన ఒప్పందం

1POINT1™
BUSINESS PROCESS PARTNERS

జూబ్లీహిల్స్, సెప్టెంబర్25(ప్రజాజ్యోతి) :

టెక్నాలజీ ఎనేబుల్డ్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (బిపిఎం)సేవల్లో ప్రముఖ ప్రొవైడర్ అయిన వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్, ప్రముఖ పబ్లిక్ లిస్టెడ్ స్వీడిష్ కంపెనీతో గణనీయమైన కాంట్రాక్ట్ విజయాన్ని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అక్షయ్ ఛబ్రా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ భాగస్వామ్యం గ్లోబల్ మార్కెట్లో కంపెనీకి పెరుగుతున్న ఉనికిని నొక్కి చెబుతుందన్నారు. ఇది అగ్రశ్రేణి సాంకేతిక పరిష్కారాలను అందించడంలో దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. స్వీడన్, ఇండియా యునైటెడ్ స్టేట్స్‌తో సహా విస్తారమైన అంతర్జాతీయ పాదముద్రతో క్లయింట్, దాని విస్తృతమైన సాంకేతిక సామర్థ్యాల కోసం వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్‌ను గుర్తించిందని తెలిపారు. క్లయింట్ కంపెనీకి మూడు ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులను అప్పగించారని, వన్ పాయింట్ వన్ సొల్యూషన్ వారి కార్యకలాపాలను స్కేల్ చేసే సామర్థ్యంపై వారి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. క్లయింట్‌లకు గణనీయమైన విలువను అందించడానికి సాంకేతికత కస్టమర్ సేవలో మా నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ ప్రాజెక్ట్‌ల ద్వారా మేము అందించే వినూత్న పరిష్కారాల గురించి మేము సంతోషిస్తున్నామని తెలిపారు.

# హైడ్రాపైపోరాటానికి బీజేపీరెడీ
# హైడ్రా దూకుడును అడ్డుకునేలా వ్యూహం



-భిన్నవాదనలపై పార్టీలో మందుగా కొంత గందరగోళం-ప్రస్తుతం అంతా ఏకాభిప్రాయానికి
-ఒక్కటిగా గర్జించాలని నిర్ణయం?
-హైడ్రాపై కమలనాథుల యాక్షన్ పై
-బీజేపీ పెద్దల అంతరంగం ఏంటి?
-న్యాయపొరాటం,కేంద్రప్రభుత్వ అధికారాల్ని వాడుకునే ప్రణాళిక
-రాష్ట్రంలో కాంగ్రెస్, వర్సెస్ బీజేపీ యుద్ధానికి హైడ్రా అంశంతో రెడీ!

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

హైడ్రాపై ఎలా ముందుకెళ్లాలనే డైలమా నుంచి బీజేపీ బయట పడినట్లే కనిపిస్తోంది.ఈ సంస్థ ఏర్పాటు సమయంలో కూల్చివేతల పై మొదట్లో భిన్న వాదనలు వినిపించిన బీజేపీ నేతలు ఇప్పుడు ఒక్కటిగాగర్జించాలనినిర్ణయించారని సమాచారం. హైడ్రా పేరిట హైడ్రామా నడుస్తోందనే ఆరోపణకే కట్టుబడాలని ఏకాభిప్రాయానికి వచ్చిన బీజేపీ నేతలు హైడ్రా దూకుడుకు కళ్లెం వేయడమెలా? అన్న విషయంపైనే ఫోకస్ చేశారట? అంతేకాదు హైడ్రాతోనే రాష్ట్రంలో మళ్లీ దూసుకుపోయేలా పొలిటికల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారని చెబుతున్నారు.

హైడ్రాపై కమలనాథుల యాక్షన్ పై
### బీజేపీ పెద్దల అంతరంగం ఏంటి?

రాష్ట్ర రాజధానినగరంలో చెరువులు ప్రభుత్వ స్థలాల ఆక్రమణదారులను హడలెత్తిస్తున్న హైడ్రాపై పోరాటానికి బీజేపీ రెడీ అవుతోంది. హైడ్రా దూకుడును అడ్డుకునేందుకు అవసరమైన అన్ని మార్గాలను వినియోగించుకోవాలని భావిస్తోంది బీజేపీ.ఇందుకోసం న్యాయపోరాటం తోపాటు కేంద్రప్రభుత్వ అధికారాల్ని వాడుకునే విషయమై ప్రణాళిక రచిస్తోంది. ముఖ్యంగా హైడ్రా కూల్చివేతలపై తొలుత బీజేపీలో కొంత గందరగోళం కనిపించింది. కాలక్రమేణా ఆ గందరగోళంఇప్పుడు తెరమరుగైంది. హైడ్రా పేరిట పెద్దలకో న్యాయం పేదలకు మరో న్యాయం అనుసరిస్తున్నారని ఆరోపిస్తున్న బీజేపీ నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్డెక్కాలని నిర్ణయించినట్లు సమాచారం.

### రఘునందన్‌రావు తొలుత మద్దతు

ఆక్రమణలపై కఠిన వైఖరి ప్రదర్శిస్తూ ప్రభుత్వ భూములు, చెరువులను పరిరక్షిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనకు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు తొలుత మద్దతు గా నిలిచారు. ఇక కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఎంఐఎం నేతల ఆక్రమణలను సైతం తొలగించాలని ప్రభుత్వానికి సూచించారు.ఇదే సమయంలో బీజేపీరాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి,ఎంపీ ఈటల రాజేందర్ వంటివారు హైడ్రా పేరిట అరాచకం చేస్తున్నారని విమర్శించారు. ఐతే ఈ భిన్న వాదనలపై పార్టీలో కొంత గందరగోళం కనిపించగా, ప్రస్తుతం అంతా ఏకాభిప్రాయానికి వస్తున్నట్లు చెబుతున్నారు. తొలుత ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడిన ఎంపీ రఘునందన్‌రావు ఇప్పుడు తన అభిప్రాయం మార్చుకున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా శని, ఆదివారాల్లో పేదల ఇళ్లనే లక్ష్యంగా చేసుకోవడంపై మండిపడుతోంది బీజేపీ. ఇక ఇదే విషయమై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందామన్నట్లు సీనియర్ నేత, ఎంపీ ఈటల రాజేందర్ అడుగులు వేస్తున్నారు. హైడ్రా కూల్చివేతలపై మరే నేత చేయని విధంగా నేరుగా బాధితుల్ని బాధితులను కలుస్తూ వారిని ఓదార్చుతున్నారు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ను సైతం ఈటల వెనక్కి నెట్టేశారంటున్నారు. హైడ్రా కూల్చివేతలపై తొలుత ప్రభుత్వానికి మద్దతుగా అన్నివర్గాలు నిలిచినా, క్రమేణా ఆ పరిస్థితిలో మార్పు వస్తోందని భావిస్తోంది బీజేపీ. ప్రధానంగా అన్నిరకాల అనుమతులు చూసి, అప్పులు చేసి ఇల్లు కట్టుకున్న, కొనుకున్న పేద, మధ్యతరగతి వారికే ఎక్కువ నష్టం







జరుగుతోందని ఆరోపిస్తోంది బీజేపీ.ఈ విషయంలో పేదలకు అండగా నిలవాలని భావించిన ఈటల రాజేందర్ హైడ్రా కూల్చివేతలపై కేంద్రానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

### ఇక హైడ్రాను టార్గెట్ చేస్తారా?

ఇక ఈటలతోపాటు బీజేపీ నేతలు మొత్తం హైడ్రాను టార్గెట్ చేయాలనే ఆలోచనకు వచ్చినట్లు చెబుతున్నారు ప్రభుత్వంపై పోరాడటానికి ఇదే ప్రధాన ఆయుధం గా భావిస్తున్న కమలనాథులు కాంగ్రెస్ పార్టీని ఇరుకు న పెట్టేలా అడుగులు వేసేందుకు రెడీ అవుతున్నట్లు చెబుతున్నారు. మరోవైపు హైడ్రాతో రాజకీయంగా తమనే ప్రయోజనం దక్కుతుందని ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ బీజేపీ ప్రచారాన్ని, పోరాటాన్ని ఎలా తిప్పికొడుతుందనేది ఆసక్తికరంగా మారింది.

### రాష్ట్రంలో కాంగ్రెస్, వర్సెస్ బీజేపీ యుద్ధానికి హైడ్రా అంశంతో రెడీ!

ఏదిఏమైనా రాష్ట్రంలో కాంగ్రెస్, వర్సెస్ బీజేపీ యుద్ధానికి హైడ్రా కారణమవ్వనుందనేది స్పష్టమవుతోంది.మొత్తానికి హైడ్రాతో రాష్ట్రంలో మైలేజ్ పెంచుకోవాలని అధికార కాంగ్రెస్ ప్లాన్ చేయగా,అదే హైడ్రాతో కాంగ్రెస్‌ను దెబ్బతీయాలనే బీజేపీ ప్లాన్ ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా బీజేపీ నేత, ఎంపీ ఈటల స్కెచ్‌తో కాంగ్రెస్ సర్కార్‌పై పైచేయి సాధించేలా అడుగులు వేస్తున్నారు కమలనాథులు. దీంతో ఇక హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్ వర్సెస్ ఎంపీ ఈటలగామారనుందా? అనేది చూడాల్సివుంది.

# డ్రగ్స్ మాఫియాలోకి జారుతున్న విద్యార్థులు

**-ఇంజనీరింగ్ కాలేజీలయాజమాన్యం ఇకనైనా తీరుమార్చుకోవాలి**
**-కాలేజీలకు సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్!**
**-తెలంగాణమరోపంజాబ్ కాకుండ చూడాల్సిన బాధ్యత కాలేజీలదే!**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు అటు ప్రభుత్వం, ఇటు అధికారులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ప్రతిరోజు గంజాయితోపాటు డ్రగ్స్ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. గత కొద్ది రోజులుగా నమోదవుతున్న డ్రగ్స్ కేసు గణాంకాలను చూస్తుంటే ఆందోళ కలిగిస్తోందన్నారు సీఎం రేవంత్.

ఇందులో ఆందోళనకల్గించే అంశంగా ఎక్కువ సంఖ్యలో ఇంజనీరింగ్ విద్యార్థులు దొరుకుతుండటం బాధాకరమని సీఎంరేవంత్ అన్నారు ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని పట్టాతో బయటికి వస్తున్న విద్యార్థులు ఉద్యోగాల దొరక్క చివరికి మత్తుకు బానిస అవుతున్నారన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రామాణికాలు సరైన స్థితిలో లేకపోవడమే ఇందుకు కారణమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రతి ఏటా ఇంజనీరింగ్ కళాశాల నుండి బయటకు వచ్చే విద్యార్థులు గ్రాడ్యుయేట్ డిగ్రీతో బయటకి వస్తున్నారు తప్పితే, ఉద్యోగ అవకాశాలు తక్కువగా వినియోగించుకుంటున్నారని సీఎం అన్నారు. సరైన విద్యాబోధన లేకపోవడం కళాశాలలో సరైన వసతులు లేకపోవడం కూడా విద్యార్థిని చదువు నుండి పక్కదోవ పట్టించే పరిస్థితులకు అద్దం పడుతుందని సీఎం రేవంత్ అన్నారు. విద్యార్థులపై సరైన శ్రద్ధ తీసుకోకుంటే ఇంజనీరింగ్ కళాశాలల అనుమతిని రద్దు చేస్తామని యాజమాన్యాలకు ముఖ్యమంత్రి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఇటీవల గంజాయి సేవిస్తూ దొరికిన విద్యార్థుల కంటే అమ్ముతూ పట్టుబడుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతూ ఉందని సీఎం రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మత్తునువదిలించేందుకు తెలంగాణ నార్కోటిక్ బ్యూరోతో పాటు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాన్ని బలోపేతం చేసినప్పటికీ ప్రతిరోజు కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఇందులో విద్యార్థులు మొదట మత్తుకు బానిసలుగా మారి ఆ తరువాత వారే మత్తు విక్రయాలు జరుపుతున్నారని సీఎం రేవంత్ తెలిపారు.



కొద్దిరోజుల క్రితం ఎక్సైజ్ పోలీసులు జరిపిన సోదాల్లో ఎస్ఆర్ నగర్ లో ఉన్న ఒక హాస్టల్లో ఐఐటీ విద్యార్థి సైతం గంజాయి విక్రయాలు జర్పుతూపోలీసులకు పట్టుబడ్డాడు. కొద్ది నెలల క్రితం ఉస్మానియా మెడికల్ కాలేజీకి సంబంధించిన పలువురు విద్యార్థులు గంజాయిని సేవిస్తూ పట్టుబడ్డారు. ఇంజనీరింగ్ కళాశాలల పరిసరాలను టార్గెట్‌గా చేసుకొని మత్తు ముఠాలు విక్రయాలు చేస్తున్నాయి. కళాశాలలో చదివే విద్యార్థులను మొదట మత్తుకు బానిసలుగా మార్చి ఆ తర్వాత వారిని ఏజెంట్లు గానీ నియమించుకొని మత్తూ దందాను చాప కింద నీరులా విస్తరిస్తున్నారు.

ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యం ఇకనైనా తీరుమార్చుకోవాలి ఇంజనీరింగ్ కాలేజీయాజమాన్యాలు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని సీఎం హెచ్చరించారు. విద్యాబోధన మొదలుకొని విద్యార్థి క్రమశిక్షణలో పెట్టే బాధ్యత యాజమాన్యానిదే అని సీఎం రేవంత్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం మరో పంజాబ్ లా కాకూడదంటే ఇంజనీరింగ్ కళాశాల లను బాగు చేయాల్సిందే అని రేవంత్ రెడ్డికి తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ దూల్‌పేట్ పేరుతో తెలంగాణ రాష్ట్రానికి సరఫరా అవుతున్న గంజాయిని సగం వరకు నిర్మూలించగలిగారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్నగంజాయి వాహనాల్ని ఎప్పటికప్పుడు పోలీసులు అడ్డుకుంటూనే ఉన్నారు.

# హైడ్రాపై కేటీఆర్ సంచలన నిర్ణయం. సీఎం రేవంత్ కు సవాల్!

**-తాను బుల్డోజర్లకు అడ్డంగా ఉంటా! కేటీఆర్ సంచలన ప్రకటన**
**-మంత్రుల ఇళ్ళు ముందు కూల్చాలి. రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్!**
**-కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం. నిరుపేదలకు మరొక న్యాయమా?**
**-మూసీ శుద్ధి వెనుక మతలబు వేరే ఉందన్న కేటీఆర్**

ప్రత్యేక ప్రతినిధి ప్రజాజ్యోతి

హైదరాబాద్ లో హైడ్రా వ్యవస్థ చెరువుల ఆక్రమణలు, ఎఫ్టిఎల్ పరిధి, బఫర్ జోన్ పరిధిలో ఉన్న ఆక్రమణలపైన కొరడా ఝులిపిస్తున్న విషయం తెలిసిందే. అయితే హైడ్రా కూల్చివేతలతో బడా బాబులే కాదు సామాన్య ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆకస్మాత్తుగా బుల్డోజర్లతో వచ్చి పేదల ఇళ్లను కూడా కూల్చివేతలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ లో అనేక కాలనీలలో ప్రజలు వాపోతున్నారు. తాను బుల్లోజర్లకు అడ్డంగా ఉంటా! కేటీఆర్ సంచలన ప్రకటన ఈ క్రమంలో తాజాగా పేదల ఇండ్లను కూలుస్తున్న హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా హైడ్రా బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన ప్రకటించారు. సామాన్య ప్రజల కోసం తాను బుల్లోజర్లకు అడ్డంగా ఉంటానని మాజీ మంత్రి కేటీఆర్ కీలక ప్రకటన చేశారు.

మంత్రుల ఇళ్ళు ముందు కూల్చాలి రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్! అంతేకాదు నిరుపేదల ఇళ్ళు కూల్చివేస్తున్న క్రమంలో హైడ్రా బాధితులు అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 40,000 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టించామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదే సమయంలో రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. మంత్రులఇళ్ళుఎఫ్ టీఎల్ పరిధి లోను,బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయని, ముందు వాటిని కూల్చాలంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం. నిరుపేదలకు మరొక న్యాయమా? అంతేకాదు జిహెచ్ఎంసి, బుద్ధ



భవన్ నాలాల పైన ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ భూములను అమ్మడానికి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నాడని సంచలన ఆరోపణలు చేశారు. ఎన్ కన్వెన్షన్ కు అనుమతి ఇచ్చింది కాంగ్రెస్సేనని పేర్కొన్న కేటీఆర్, హైడ్రా కూల్చివేతల పైన కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం నిరుపేదలకు మరొక న్యాయమా? అంటూ ప్రశ్నించారు. నిరుపేదలు హైడ్రా కారణంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నగరంలోని ఎమ్మెల్యేలతో చర్చించి దీనిపై ఒక నిర్ణయానికి వస్తామని స్పష్టం చేశారు. పబ్లిసిటీ స్టంట్ లు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం ఎక్కువకాలం ప్రభుత్వాన్ని నడపలేదన్నారు. నిరుపేదల పట్ల హైడ్రా ప్రతాపానికి వేదశ్రీ అనే ఒక బాలిక ఉదాహరణ అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుల్డోజర్లకు అడ్డుగా తాను ఉంటానని సామాన్య ప్రజల కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తామని తేల్చి చెప్పారు. మూసీ శుద్ధి వెనుక మతలబు వేరే ఉందన్న కేటీఆర్ ఇక మూసీ సుందరీకరణ పేరుతో వేలకోట్లకుంభకోణం జరుగుతుందని ఆరోపించారు. మూసీ సుందరీకరణ ను సీఎం రేవంత్ పాకిస్తాన్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. మూసిని కొత్తగా శుద్ధి చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్న కేటీఆర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ఎస్టిపిలను ఉపయోగించుకుంటే సరిపోతుందన్నారు. అసలు మూసీని శుద్ధి చేయడం వెనుక ప్రభుత్వానికి వేరే ఉద్దేశం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఎంజీ విండ్సర్ ఈవీని ఆవిష్కరించిన నైనా జైస్వాల్



హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :

రాష్ట్రంలోని వినియోగదారుల కోసం జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఆధ్వర్యంలో ఎంజీ సీయూవి విండ్సర్ ఈవీ కారును ఎంజీ మోటార్, పిపిఎస్ మోటార్స్ అధికారుల సమక్షంలో జాతీయ, దక్షిణాసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ నైనా జైస్వాల్ విడుదల చేసినట్లు జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతీందర్ సింగ్ బజ్వాఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని పిపిఎస్ మోటార్స్ షోరూమ్ వేదికగా బుధవారం ఈ మోడల్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ భారత దేశపు మొదటి ఇంటెలిజెంట్ సీయూవి సెడాన్ సౌలభ్యాన్ని, ఎస్యూవి యొక్క విస్తీర్ణాన్ని సమ్మిళితం చేసి వినియోగదారులకు విలాసవంతమైన బిజినెస్‌క్లాస్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.

# మత్స్యకారులకు అందవలసిన అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేస్తాం-

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి:**



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):

మత్స్యకారులకు అందవలసిన అన్ని సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ఎన్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన రాష్ట్ర మత్స్యకారుల సదస్సులో ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ చెరువులు కుంటలు కబ్జాల నుండి కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. భవిష్యత్తు తరాలకు మరియు మత్స్యకారుల కుటుంబాలకు జీవన ఉపాధి కల్పించే పూర్తి బాధ్యత మాదేనని హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అందవలసిన అన్ని సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తామని తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి వర్యుల దృష్టికి మత్స్యకారుల సమస్యలన్నీ తెలియజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్,మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరింకల నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్,ణ జిల్లా అధ్యక్షుడు జనమోని శంకర్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు